ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 31, అక్టోబర్ 2023 | 16 పేజీలు




16వ పేజీలో...

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలు నిర్వహించాలి

- ఆదాయపు పన్ను, బ్యాంకు కంట్రోలింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష


2వ పేజీలో...

# అమ్ముడుపోయిన సరుకు నాకు.. అవసరం లేదు

## నికార్సయిన సరుకు చాలు

**కరోనా సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఎక్కడున్నాడో చెప్పాలి**

**ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి అజయ్**

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం నగర ప్రజల కోసమే రాజకీయాల్లో ఉన్నానని, అమ్ముడుపోయే సరుకు తనకు అవసరం లేదని, తనకు నికార్సయిన సరుకు మాత్రమే చాలునని మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మం 42,52 డివిజన్‌లలో ఏర్పాటు ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. ఖమ్మం నగరాభివృద్ధి కోసం తాను చేసిన కష్టం ప్రజలక తెలుసున్నారు. వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ఇక్కడి ప్రజలు ఆపదలో ఉన్నపుడు కాంగ్రెస్ వాళ్లు ఏ ఒక్కళ్లూ రాలేదన్నారు. ఇప్పుడు కేవలం ఓట్ల కోసమే వస్తున్నారని, ఓట్లు అయిపోగానే వాళ్లు కంటికి కూడా కనపడరని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గ ప్రజల ప్రతీ


2వ పేజీలో...

# నాయకుడు ఎకరాల్లో.. అనుచరులు గజాల్లో

**ఖమ్మంను కబ్జాల మయం చేశారు**

**చివరకు గొల్లగూడెం స్మశానం కూడా మిగలలేదు**

**బందిపోటు ముఠాను తయారు చేసి సిటీ మీదకు వదిలారు**

**మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల**

ఖమ్మం, ప్రభాతవార్త

యథారాజా తథా ప్రజా అన్నట్లు నాయకుడు ఎలా ఉంటే కార్యకర్తలు అలా ఉంటారని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం 14వ డివిజన్ గొల్లగూడెంలో ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆయన ఎకరాల్లో గవర్నమెంట్ స్థలాలు ఆక్రమిస్తే ఆయన శిష్యులు గజాల్లో సమాన్యుల ప్లాట్లు ఆక్రమించి వేల కోట్లు అక్రమంగా సంపాదించారని విమర్శించారు. వీళ్ల ఆగడాలకు గొల్లగూడెం స్మశానం కూడా మిగలలేదన్నారు. ఒక బందిపోటు



# జెండా పీకేశారు

## ఎన్నికల బహిష్కరణతో టిడిపి అయోమయం

## నలభై ఏళ్ళ చరిత్ర పరిసమాప్తం

అశ్వారావుపేట-ప్రభాతవార్త : నలభై ఏళ్ళ క్రితం ప్రభంజనమై పుట్టుకొచ్చి.,మేం తప్ప తెలుగు రాష్ట్రానికి మరోదిక్కులేదనే ధోరణిలో ఏకఛత్రాధిపత్యాన్ని చెలాయిస్తున్న కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకిలించి పారేసిన "తెలుగుదేశం" ఈనాడు తెలంగాణా భూభాగంలో సంపూర్ణ అస్త్రసన్యానం చేసింది. ఆశాఖ అధ్యక్షుడు కాసాని.జ్ఞానేశ్వరే స్వయంగా ఈ విషయాన్ని సోమవారం సాయంత్రం ప్రకటించారు. ఇది చారిత్రాత్మక అంశం. ఇరవై పాతికేళ్ళ వయసున్న యువతీయువకులకు టిడిపి వైభోగం తెలియదు. కానీ దివంగత ఎన్‌టిఆర్ పెట్టిన ఈ రాజకీయ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలమీద ఎంతటి ప్రభావం చూపిందో పాతవాళ్ళకి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కాల ప్రవాహంలో తెలుగురాష్ట్రం రెండుగా విడిపోయిన తర్వాత మొన్నమొన్నటి దాకా కూడా చంద్రబాబు నాయకత్వంలో సత్తుపల్లి-అశ్వారావుపేట లాంటి నియోజకవర్గాల్లో తన ప్రాభవాన్ని నిలబెట్టుకున్నది.

2వ పేజీలో...

# ఆ నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్

**సమస్యాత్మక నియోజకవర్గాలుగా పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం**

ఖమ్మం, ప్రభాతవార్త :రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలను సమస్యాత్మాకంగా గుర్తిం చామని, ఆయా చోట్ల పోలింగ్ సమ యాన్ని కుదిస్తామని ఎలక్షన్ కమిషన్ తెలి పింది. ఈ మేరకు ఈసీ విడుదల చేసిన ప్రక టనలో రాష్ట్రంలోని13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటకు పోలింగ్ ముగించనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలోని మిగతా

2లో...

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తా

-నేను మాట ఇచ్చానంటే చేసి చూపిస్తా

-పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

-ఘనంగా పొంగులేటికి ప్రజలు స్వాగతం


2 లో..


2 లో..

# మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

మరింతగా అభివృద్ధి చేస్తా

పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

కందాళకు ప్రజల ఘన స్వాగతం

# ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్


2లో...

## అమ్ముడు పోయిన సరుకు నాకు అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి..)

కష్టంలో తాను ఉన్నానన్నారు. కరోనా సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఎక్కడున్నాడో చెప్పాలని ప్రశ్నించారు. అలాగే మున్నేరు వరద సమయంలో కంటికి కూడా కనిపించలేదన్నారు. ఇప్పుడు తన స్వార్థం కోసమే ప్రజలపై ప్రేమ కురిపిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ ఏసీ గదుల్లో ఉండే తుమ్మలను గెలిపిస్తే అతను ఇక్కడ ఉండరని, రాత్రయితే హైదరాబాద్ లేదా సత్తుపల్లి వెళ్లిపోతారన్నారు. తుమ్మల ప్రజలకు అందుబాటులో ఉండే మనిషి కాదని తెలిపారు. కావున ప్రజలు ఆలోచించి మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే తనను గెలిపించాలని కోరారు.

ఎంత అభివృద్ధి చేసినా ఎన్నికల సమయంలో కొంత మంది ఇక్కడికి వచ్చి విష ప్రచారం చేసి తనపై బురద చల్లాలని చూస్తున్నారన్నారు. ఇక్కడ అన్ని కులాలు, మతాలకు సమన్యాయం చేసి అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని అన్ని పథకాలు అందజేసి న్యాయం చేశానని తెలిపారు. మళ్లీ తనను గెలిపిస్తే ఇప్పుడు చేసిన అభివృద్ధికి ఐదింతలు చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

# నరం లేని నాలుకలా మాట్లాడుతున్న తుమ్మల

**-మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి తనపై పనికట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, నరంలేని నాలుకలాగే మాట్లాడుతున్నారని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగర ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఇప్పుటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తను ఒక్కడే బాగు పడాలనే మనస్థత్వం కలవాడని, నేను చేసిన అభివృద్ధి కూడా అతనే చేసినట్లు ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తుమ్మల ఇంతకాలం రాజకీయంలో ఉండి ఖమ్మం నగరానికి ఏమైనా అభివృద్ధి చేశారా, 5 సంవత్సరాల క్రితం ఖమ్మంలో ఇంత అభివృద్ధి ఎప్పుడైన జరిగిందా అని ప్రశ్నించారు. అభివృద్ధి జరగడం కారణంగా సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు వచ్చాయని, తద్వారా ప్రైవేట్ రంగంలో అనేక మందికి ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు. అభివృద్ధి పనులు దక్కించుకునే వారు టెండర్ వేసుకుని పనులు చేసుకుంటారని, ఆ మాత్రం కూడా తెలియని వారికి రాజకీయాలు అవసరమా అని ఎద్దేవా చేశారు.

కనీస అవగాహన లేకుండా నిస్సిగ్గుగా మాట్లాడటం సిగ్గు చేటు అని, నాపై బురద జల్లాలి అని తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఆలోచన చేయాలని, అసంబంధమైన ఆరోపణలను ప్రజలు తిప్పి కొట్టాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో డాక్టర్ భాగం కిషన్‌రావు, డాక్టర్ చైతన్య, డాక్టర్ సీతారాం, డాక్టర్ నవీన్, డాక్టరన అనూష, డాక్టర్ ఆలురి వంశీ, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

**నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి, మరింతగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. మాయ మాటలు చెప్పే వాళ్ళ మాటలు నమ్మి మోసపో వద్దని, ఎన్నికల తర్వాత వాళ్ళు మనకు కనబడ రని ఆయన చెప్పారు. సోమవారం గువ్వలగూడెం, ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కొరట్లగూడెం, అమ్మగూడెంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, బతుకమ్మలతో కోలాటం ఆడుతూ డప్పుల సప్పుళ్ళతో ఘనంగా స్వాగతం పలికారు. బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డికి మహిళలు తిలకం దిద్ది హారతులు ఇచ్చారు. గ్రామ వీధులలో ఆయన తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు అందరికి అందే విధంగా కృషి చేసినట్లు ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేసినట్లు ఆయన చెప్పారు. నేను ఏలాగైతే మీా అందరికి సేవ చేసానో, అలాగే, మీరందరూ నన్ను మనస్ఫూర్తి గా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, ఆచార్లగూడెం, అమ్మ గూడెం గ్రామాల సర్పంచ్‌లు రేగూరి శ్రావణ్ కుమార్, గండు సతీష్, మండల పరిషత్ కోఆ ప్షన్ మెంబర్ ఎండి వాజిద్, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగే శ్వర రావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మం డల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివా సరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనా రాయణ, బచ్చలకూరి శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, కొండా కనకప్రసాదు, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహారావు, పాం నేని వెంకటనారాయణ, కుండా శ్రీనివాసరావు, పగిడికత్తుల రాంబాబు, బొలికొండ వెంకటనారా యణ, వేణునాథం, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తా

**నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
నేను మాట ఇచ్చానంటే అది చేసి చూపిస్తా, అందు కోసం ఎక్కడిదాకైనా వెళ్తా, మీ అందరి సాక్షిగా చెబుతున్నా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించండని పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. మీ దీవెనలతో కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందన్నారు. తాను గెలిచిన ఏడాదిలోనే పాలేరు నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తానని వెల్లడించారు. సోమవారం ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కొరట్లగూడెం, అమ్మగూడెం, రాజేశ్వరపురం, శంకరగిరితండా, మూటాపురం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆయా గ్రామాల నందు కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, కోలాట బృందాలు, డప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రచార రథం పైనుంచే ఆయన ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఓటర్‌లను అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచార పర్యటనను సాగించారు. పాలేరుకు ఆరు గ్యారెంటీల హామీ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి వాటిని తప్పక అమలు చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. మీ శ్రీనన్న మాట ఇస్తున్నాడు, తప్పేది లేదంటూ ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వివిద రాజకీయ పార్టీలకు చెందిన పలువురు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కొరట్లగూడెం గ్రామ సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, మైసా శంకర్, ముత్తినేని వీరయ్య, కడియాల శ్రీనివాసరావు, బచ్చలకూరి మైసయ్య, బచ్చలకూరి నాగరాజు, రేగూరి హనుమంతరావు, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, ఖాజామియా, యెనికె జానకిరామయ్య, గూడవల్లి రామబ్రహ్మం, అనంతు కాశయ్య, కడియాల నరేష్, నర్రా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాయకుడు ఎకరాల్లో.. అనుచరులు గజాల్లో

(మొదటి పేజీ తరువాయి..)

ముఠాను తయారు చేసి సిటీ మీదకు వదిలారన్నారు. అంతర్గత సీసీ రోడ్ల నుండి హైవేల దాకా ఆయన కంపెనీ ఉండడం గమనార్హం అన్నారు. తాను శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే ఆ కాంట్రాక్టర్‌లను బెదిరించి కంపెనీ వర్క్స్ లాక్కోవడం దురదృష్టకరం అన్నారు. జనం కష్టంతో గెలిచిన కార్పొ రేటర్లు కబ్జాలకు పాల్పడుతూ వందల కోట్ల సంపాదనే ధ్యేయంగా పనిచే స్తున్నారని ఆరోపించారు. అలాంటి కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి వస్తామని కబు ర్లు పెడుతున్నారని, కానా అవినీతి చేసిన కార్పొరేటర్లను తాము పార్టీలోకి తీసుకోవడం లేదన్నారు. ఈ కబ్జా కోరులు, అవినీతి పనుల బారి నుండి నియోజకవర్గాన్ని కాపాడుకోవడం కోసమే ఇక్కడ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కావున ఒక్క నెల రోజులు తన కోసం కష్టపడి పనిచేసి గెలిపిస్తే జీవితాంతం ఇక్కడి ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## జెండా పీకేశారు

(మొదటి పేజీ తరువాయి..)

రెండు చోట్లా ఈ పార్టీ తరఫున నిలిచిన వారు ఎంఎల్ఏ లు అయిన విషయం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సత్తుపల్లి లో అయితే 2009 నుంచి 2018 దాకా సైకిల్ గుర్తు దిగ్విజయంగా పరుగులు పెట్టి వెంకట వీరయ్య హ్యాట్రిక్ శాసనసభ్యునిగా రికార్డు నమోదు చేయడం విశేషం. ఇంత ప్రత్యేకత లున్న తెలుగుదేశం ఈనాడు తెలంగాణా ఎన్నికల్లో మడమ తిప్పేయడంతో చరిత్ర సమాప్తమనే భావనలు వ్యక్తమవుతున్నాయి. ఆ పార్టీ తరఫున నిలబ డేందుకు అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి కట్రం స్వామి చాలా కష్టప డ్డారు. తన ఆర్థిక శక్తికి మించి పాపం ఖర్చు చేశారు. ఈరోజున ఇలాంటి వారి పరిస్థితి ఏమిటి ? వీరిని ఆదుకునేది ఎవరు ? రకరకాల ఆవసరాల కోసం చేతులు చాచేవారు..,తమ ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టేవారు కూడా రాజకీయాల్లో ఉండవచ్చు. కానీ వీళ్ళు అలాంటి చౌకబారు మనుషులు కాదు. మరి ఇలాంటి నిబద్ధత గల వ్యక్తులకు ఈరోజున పార్టీ ఇంచ్చింది ఇదేనా అనే విమర్శలు ఎదురవుతున్నాయి. ఇందాకే చెప్పినట్లు చెల్లాచెదురైన క్యాడర్ 80శాతానికి పైగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు వెనకాల ఉండిఉండవచ్చు. తత్తిమా వారంతా ఎటువైపు వెళ్ళాలి ? ఇప్పటిదాకా వీరు ఖర్చు పెట్టిన దానికి బాధ్యత ఎవరు వహిస్తారు ? ఇదంతా జవాబు లేని ప్రశ్నల పరంపర. ఇక భవిష్యత్తులో తెలంగాణాలో తెలగుదేశం అంతర్ధానమైనట్లే అనే భావనలు వ్యక్తమవుతున్నాయి.

## ఆ నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్

106 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గం టల వరకు పోలింగ్ నిర్వహిస్తామని ఈసీ వెల్లడించారు. ఈసీ ప్రకటించిన 13 నియోజకవర్గాల్లో పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలు చేరాయి. ఈస్థానాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది.

## ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

**ఖమ్మం,అక్టోబర్ 30, ప్రభాతవార్త :**
ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నేపథ్యంలో చేసే ప్రతి ఖర్చుకు సంబంధించి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ నమోదు అయిన నాటినుండి నవంబర్ 30 వ తేదీ పోలింగ్ జరిగే వరకు రాజకీయ పార్టీలు ఖర్చుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థుల ఏజెంట్లు కచ్చితంగా నమోదు చేయాలని, ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థుల ఏజెంట్లు కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. వ్యయ పరిశీలకుల కమిటీ వద్ద ఉన్న ఖర్యుల వివరాలు, అభ్యర్థుల వద్ద ఉన్న ఖర్చుల వివరాలలో తేడాలు ఉండకూడదని అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకుల కమిటీ వద్ద ఉన్న ఖర్యుల వివరాలు, అభ్యర్థుల వద్ద ఉన్న ఖర్చుల వివరాలలో తేడాలు ఉండకూడదని అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకుల కమిటీ వద్ద ఉన్న ఖర్చుల వివరాలు, అభ్యర్థుల వద్ద ఉన్న ఖర్చుల వివరాలలో తేడాలు ఉండకూడదని అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు రిజిస్టర్ లను 3 సార్లు తనిఖీ చేస్తారని ఆయన తెలిపారు ఎన్నికల కొరకు అభ్యర్థులు బ్యాంకు ఖాతాలు తెరవాలని ఆయన అన్నారు. నవంబర్ 3 నుండి నవంబర్ 10 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉంటుందని, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన అన్నారు. నవంబర్ 13న నామినేషన్ల స్క్రూటిని ఉంటుందని, నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని ఆయన అన్నారు. నామినేషన్ల ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారిణి విజయకుమారి, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ గౌస్ కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసునూరి శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సీపీఐ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సాంబశివరావు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. కృష్ణ టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను ఫామ్ హౌస్‌కు పరిమితం చేద్దాం: డాక్టర్ కెవికె



ఖమ్మం, అక్టోబర్ 30, ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమకారులకు, ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని విస్మరించే ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఫామ్ హౌస్‌కే పరిమితం చేద్దామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ కెవి కృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఫోరం స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణవాదుల కలను సాకారం చేసిన తెలంగాణా తల్లి సోనియాగాంధీకి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి గిఫ్ట్‌గా ఇవ్వాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి తెలంగాణ ద్రోహులను అందలం ఎక్కిచ్చిన కెసిఆర్‌ను ఓడించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఉద్యమకారులు మద్దతు ఇచ్చి గెలిపించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి విద్యాసాగర్, గోపగాని శంకర్‌రావు, గుంతేటి వీరభద్రం, పద్మాచారి, ప్రభాకర్, మస్తాన్, ఆంజనేయులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఉద్యమకారుల పట్ల సానుకూల వైఖరితో ఉన్న దృష్ట్యా నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఉద్యమకారులంతా ఒక నిర్ణయం తీసుకోవడంకోసం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యమకారులు హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు.

# 1న కల్లూరు రానున్న సీఎం కేసీఆర్

## ముమ్మరంగా ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాటు


## సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త: రాష్ట్రంలో వచ్చే నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఇప్పటికే రాష్ట్రంలో ప్రకటించడం జరిగింది. ప్రకటించిన అభ్యర్థులను గెలిపించే విధంగా ప్రజా ఆశీర్వాద సభల పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల షెడ్యూల్ తేదీలను ఖరారు చేశారు. దీనిలో భాగంగా నవంబర్ 1వ తేదీన సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరులో ఆశీర్వాద సభ బుధవారం మధ్యాహ్నం 1.30 నిమిషాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను ప్రకటించడం జరిగింది. ఆయన గెలుపుకోసం సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభతో బహిరంగ సభ కల్లూరులో ఏర్పాటు చేయతలపెట్టారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గంలో మూడు దఫాలుగా గెలిచి నాల్గవ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచారు. ముఖ్యమంత్రి వచ్చే ఈ సభా ప్రాంగణం 50 ఎకరాల విస్తీర్ణంలో సుగర్ ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలో 60 వేల మంది ఈ సభకు హాజయ్యేందుకు ఏర్పాటు చేస్తున్నారు. సీఎం హాజరయ్యే సభా ప్రదేశాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి హాజరయ్యే సభకు ప్రజలను మరింత ఉత్సాహ పరిచేందుకుగాను ప్రముఖ జానపద గాయని మధుప్రియ హాజరవుతున్నట్లు తెలిపారు. అదే విధంగా వచ్చేనెల 9వ తేదీన బీఆర్ఎస్ అభ్యర్థిగా సండ్ర వెంకట వీరయ్య నామినేషన్ వేయడానికి కూడా నామినేషన్ వేయడానికి ఖరారు చేసినట్లు ఆ పార్టీ అనుచరులు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత తొలిసారిగా బహిరంగ సభకు హాజరవుతున్న సీఎం కేసీఆర్ సభకు నియోజకవ్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేందుకు నాయకులు జన సమీకరణలో నిమఘ్నమయ్యారు.

# అయ్యప్ప స్వామి బ్రహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





సత్తుపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త: సత్తుపల్లి పట్టణ సమీప జేవీఆర్ పార్కుకు ఎదురుగా ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో 8వ వార్షికోత్సవ బ్రహోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాముల భజనలతో మారుమ్రోగింది. అయ్యప్ప స్వామివారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆయన సతీమణి మహాలక్ష్మి , ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు దంపతులు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ దంపతులు హాజరై ఈ బ్రహోత్సవాలలో పాల్గొని పడి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించి ప్రత్యేకంగా వారి చేతులు మీదుగా వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు వందనపు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, కూసంపూడి మధు, బొలిశెట్టి శివకుమార్ , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశం



**వైరా రూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త:** వైరా మండలం విప్పలమడక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశం జరిగింది. బూత్ కమిటీ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని, వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ కారు గుర్తుపై ఓటు వేయాలని, దిశా నిర్దేశం కార్యకర్తలకు బాణాల వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రతి బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, గుజ్జర్లపూడి దేవరాజు, విప్పలమడక బూత్ కమిటీ సభ్యులు ఎంపిటిసి బూరుగు సంజీవరావు, పారుపల్లి నాగం, మేడా రాంబాబు, అక్కిశెట్టి వెంకటేశ్వర్లు, ముత్త మాల విజయ్ రాజు, మన్నెం రమేష్, దేవ భక్తిని నరేష్, గరిడేపల్లి హరీష్, కోపిల ఆంతోని, ముత్తమాల దేవానందం, ముత్తమాల వెంకటరత్నం, వాకదాని బాబురావు, ముత్తమాల బెంజ్, దబ్బూరి రామకృష్ణ, చల్లా భూమేశ్వరరావు, ముత్తమాల బాబు, తెల్లూరి ఏలియా, మేడా శ్రీనిఆవసరావు, విరిసిన శ్రీనివాసరావు ు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ కెవికె



ఖమ్మం, అక్టోబర్ 30, ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర మ్రన్‌గా డాక్టర్ కె.వి.కృష్ణారావు ఎన్నికయ్యారు. సోమవారం సంఘం కార్యాలయంలో జరిగిన సర్వ సభ్యసమావేశంలో డాక్టర్ కృష్ణారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ 1న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశానికి ఉద్యమకారులు అధక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు, ఖమ్మం పట్టణంలోని ఒయాసిస్ ఫంక్షన్ హాల్ ఉదయం 11గంటలకు ఈ సమావేశం ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో శివాలయ పూజారి మృతి



కారేపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త : విశ్వేశ్వర విగ్నేశ్వర అర్చక పురోహిత సంఘం కారేపల్లి కామేపల్లి మండల అధ్యక్షుడు కారేపల్లి లో గలపురాతన శివాలయంలో ప్రధాన పూజారిగా పనిచేస్తున్న గుండు రామచంద్రమూర్తి సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఐదు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు ఆపరేషన్ నిర్వహించారు. అయినను ఆయనలో ఎటువంటి చలనం లేకపోవడంతో సోమవారం ఉదయం రామచంద్రమూర్తి మృతి చెందారు. ఆయన మృతితో కారేపల్లి మండల వ్యప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. 40 సంవత్సరాలుగా పౌరోహిత్యాన్ని నమ్ముకొని కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లోని శివాలయంలో పూజారాగా పనిచేస్తున్నారు. సుమారు గత రెండేళ్ల క్రితం అనారోగ్యానికి గురి కావాడంతో గుండెకు శస్త్ర చికిత్స చేశారు. అనంతరం యధావిధిగా ఆలయంలో విధులు నిర్వహించేవారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాదులోని వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు రామచంద్రమూర్తికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు వైద్యం నిర్ధారించారు పూజారి మృతి పట్ల కారుపల్లి గ్రామనికి చెందిన ప్రముఖ వ్యాపారులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ



సత్తుపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త: వచ్చే నెల 30వ తారీఖున జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలో ఎన్నికలకు హాజరయ్యే సిబ్బందికి సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి ఆధ్వర్యంలో సోమవారం సిబ్బందికి తర్ఫీదు ఇచ్చారు. రెండు రోజుల పాటు జరగనున్న పీవోలకు, ఏపీవోలకు ఐదుగురు ట్రైనీ మాస్టర్లచే ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడానికి తర్ఫీదు ఇస్తున్నారు. నియోజకవ్గంలో మొత్తం 626 మందిని 5 బ్యాచ్‌లగా చేసి ఎన్నికల నిర్వహణపై తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది. తొలి రోజున 313 మందికి థియరీపై శిక్షణ ఇవ్వడం జరిగింది. రెండవ రోజు ఈవిఎం బాక్స్‌లపై మరియు పోస్టల్ బ్యాలెట్‌ల విధానంపై మరియు ఓటరు ఏ విధంగా ఓటు వేయాలనే విధానంపై క్షుణ్ణంగా ఐదురుగు ట్రైనీ అ ధికారులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బందితో పాటు సెక్టారు అధికారులకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో సిబ్బంది అందరికీ కూడా ఎన్నికల నిర్వణపై అవగాహన పూర్తి స్థాయిలో అర్ధమైందా లేదా అని గుర్తించేందుకు వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలలో పాస్ అవని పక్షంలో మరలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆర్‌వో అశోక్ చక్రవర్తి తెలిపారు. అదే విధంగా నవంబర్ 3వ తేదీన కూడా రెండవ విడత శిక్షణ ఉంటుందని ఆయన అన్నారు.




## ఎన్నికల ప్రచార వాహనాన్ని ప్రారంభించిన డా.తెల్లం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు ఆర్టీసీ ఇన్ గేట్ వద్ద గల శ్రీ కనకదుర్గ దేవాలయంలో సోమవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వెంకట్రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్‌ల ఆధ్వర్యంలో ప్రచార రథాలు ప్రారంభించారు. పార్టీ రూపొందించిన ఎన్నికల మెనిఫెస్టో కరపత్రాలను ఓటరులకు వివరిస్తూ అధికారికంగా ఎన్నికల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**-ఎమ్మెల్సీ గోపినాథరెడ్డి**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశం సోమవారం ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కుంజా ధర్మారావు ఇంటి వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ గోపినాథ్‌రెడ్డి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దేశవ్యాప్తంగా బీజేపీ అనేది ఒక బ్రాండ్ అని, అలాంటి బ్రాండ్‌కు భద్రాచలంలో ఉన్న ప్రత్యేక పరిస్థితులు నుకూలంగా ఉన్నాయని, తెలంగాణలో భద్రాచలంలో బిజేపీ జెండా ఎగరడం ఖాయమని, దానికి కార్యకర్తలు రోజు కనీసం 15 గంటలు పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కుంజా ధర్మారావు మాట్లాడుతూ .. దేశంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు బిజేపీ ద్వారానే సాధ్యమని, అప్పుడే భద్రాచలం అభివృద్ధికి నిధులు వస్తాయని, ఒక స్థానికుడిగా, ఒక పూర్తిస్థాయి రాజకీయ కార్యకర్తగా భద్రాచలం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కన్వీనర్ నల్లా సోమశేఖర్, జిల్లా ఇంచార్జ్ రంగరాజు రుక్మారావు , పార్లమెంట్ ప్రధాన్ నూకల వెంకట్‌నారాయణరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యెర్రం రాజుబెహరా, అసెంబ్లీ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా కార్యదర్శి కణితి విత, జిల్లా కార్యదర్శి జాడి లక్ష్మి, సోషల్ మీడియా కన్వీనర్ బోడ సత్యనారాయణ, వాజేడు మండల అధ్యక్షుడు కందుల రామ్‌కిషోర్, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, గుంటక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

**-ఎమ్మెల్సీ తాత మధు**

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ దూకుడు పెంచింది. సోమవారం పట్టణంలోని శ్రీకనకదుర్గమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రచార వాహనాలకు ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ . భద్రాచలం ప్రాంత అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే




సాధ్యమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భద్రాచలం ఆలయ అభివృద్ధితో పాటు కరకట్ట పొడిగింపు కార్యక్రమాలు త్వరలోనే ప్రభుత్వం చేపట్టబోతుందని ఆయన తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరారు. అదేవిధంగా భద్రాచలం అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు నేతలు బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి పాల్పడుతున్నారని, ఇది సరైన పద్దతి కాదని, పద్దతి మార్చుకోకపోతే టీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ప్రజలలో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు బురదజల్లే కార్యక్రమాన్ని చేపడుతున్నారని, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని ఆయన అన్నారు.

# 1 నుండి 9వరకు అమరవీరుల సంస్మరణ సభలను జరపండి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భూమి, భుక్తి, విముక్తి కొరకు ప్రాణాలను అర్పించిన సీపీఐ (ఎం.ఎల్) అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించాలని నవంబర్ 1 నుండి 9 వరకు జరిగే అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బూర్గంపహాడ్ మండలంలో స్థానిక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ భూమి, భుక్తి, విముక్తి కొరకు ఆదివాసీ, గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ అమరవీరులకు రెడ్



సెల్యూట్ తెలపాలని, వారి త్యాగం ఆశయంకై అందరం పోరాడాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, బత్తుల వెంకటేశ్వరరావు, నీలం రామచంద్రయ్య, పొట్ల రామనర్స య్య, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, ఇటీవల గుండాలలో జరిగిన కామ్రేడ్ పూనం లింగన్న ఎన్‌కౌంటర్ వరకు ఎందరో వీరులు ప్రాణాలు ఇచ్చారని వారన్నారు. మన డివిజన్‌లో ఒక్కొక్క ఊరికి ఒక్కొక్క పోరాట చరిత్ర ఉందని ఆది నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత, కర్తవ్యం మన మీద ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ, బూర్గంపహాడ్ సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు, భద్రాచలం డివిజన్ నాయకులు వై.ఎస్.రెడ్డి, బర్ల రామకృష్ణ, పవన్ నరసింహారావు, సాంబారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీజీ మారాయిగూడెంలో మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొవాసి లక్మను దుమ్ముగూడెం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోడి చంటి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం మంత్రిని కలిశారు. దుమ్ముగూడెం మండల సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సీజీ మారాయిగూడెంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆ రాష్ట్ర మంత్రిని దుమ్ముగూడెం మండల నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని జరగనున్న



అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం పరిధిలో ఉన్న దుమ్ముగూడెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు కోసం ప్రచారం నిర్వహించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లక్మ సానుకూలంగా స్పందించి దుమ్ముగూడెం మండలంలో ప్రచారానికి వస్తానని నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంజా ధర్మరావు, కల్లూరి మంగరాజు, పాయం తిరుపతిరావు, సోడి చిట్టిబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంను కరువు మండలంగా ప్రకటించాలి

**-పంటలు ఎండిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి**

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఈ ఖరీఫ్ సీజన్‌లో తీవ్ర వర్షాభావాల వల్ల పంటలు ఎండిపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని దుమ్ముగూడెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీలోని ఎండిపోయిన పంట పొలాలను సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య



బృందం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలోని వేలాది ఎకరాలుగా పత్తి, వరి పంటలు తీవ్ర భావంతో ఎండిపోయాయని, లక్షలాది రూపాయలు పంట పొలాలపై వెచ్చించిన రైతాంగం అప్పుల ఊబీలో కూరుకుపోయారని, వీటిని దృష్టిలో ఉంచుకుని దుమ్ముగూడెంను కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆకాశ వాయలపై ఆధారపడి పంటలు వేసిన రైతాంగం, వర్షాలు లేక పంటలు ఎండిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని వారు తెలిపారు. తాలిపేరు ప్రథమ ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములైన తూరుబాక, మారేడుబాక, బీ.కొత్తగూడెం, సింగవరం గ్రామ పంచాయతీల పరిధిలో సాగునీరు అందక రైతాంగం అనేక కషాలు పడుతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, బొల్లి సత్యనారాయణ, మల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నిమ్మల మధు, బుర్రం వెంకటేశ్వర్లు, వేల్పుల సింగయ్య, కామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామికి గరుఢసేవ



*గార్ల, అక్టోబర్30 ప్రభాతవార్త:* కళ్యాణం అనంతరం మూడవ రోజు సోమవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామికి స్వయంభూ వెలసిన మర్రిగూడెం శ్రీపురం దేవాలయంలో వైభవంగా గురుఢ సేవ నిర్వహించారు. మండల పరిధి మర్రిగూడెం సమీపంలో కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా స్వయంభూగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వస్వామి బ్రహోత్స వాలలో భాగంగా 5వరోజు స్వామివారి ఆలయంలో వంశపారంపర్య అర్చకులు ఉదయం 7గం.లకు ప్రాభోదకి, 8గం.లకు నిత్యహవనము, బలిహరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అనంతరం గరుఢసేవ నిర్వహించడం ఆనవాయితీ. సాయంత్రం ఆలయంలో వేదమంత్రోత్స రణ, సన్నాయి వాయిద్యాల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత వేటవేంకటేశ్వర స్వామికి అభిషేకాలు జరిపించి నూతన పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో అలంకరించి పూలతో అంగరంగ వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంపై స్వామి అమ్మవారలను అలంకరించారు. ఈసందర్భంగా దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాద్యక్షులు బూడిదరాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, సభ్యులు పరీక్షన్‌నరేందర్, మేకల వెంకటేశ్వర్లు, భక్తులు భూక్య రాములు నాయక్ పాల్గొని గరుఢసేవను ప్రారంభించారు. సన్నాయి, మేళతాళాలతో ఆలయం చుట్టు ఏడుకొండలవాడ వేంకటరమణ గోవిందా.. గోవిందా.. భక్తుల నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం సదస్యం, తీర్థప్రసాదగోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, వెంకటాచార్యులు, కృష్ణమాచార్యులు, పవన్‌కుమారన, మధుస్వామి, అచ్యుత్‌తానందస్వామి, రమేష్‌స్వామి, భక్తులు భూక్య రాములు నాయక్, కోటనరేష్,, తదితరులు పాల్గొన్నారు.

**నేడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వరస్వామి తెప్పోత్స వం:**

శ్రీదేవి భూదేవి సమేత వేటవేంకటేశ్వర స్వామి బ్రహోత్స వాలలో భాగంగా మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన స్వయంభూ పుణ్యక్షేత్రం శ్రీపురం దేవాలయంలో మంగళవారం సాయంత్రం గం.4.05ని.లకు వైభవంగా తెప్పోత్స వం నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయకమిటి, అర్చకులు తెలిపారు. భక్తులు అధజకసంఖ్యలో స్వామివారి తెప్పోత్స వంలో పాల్గొని దర్శించుకొని సనత్వామివారి కృపకు ప్రాప్తులు కాగలరని

# హుజురాబాద్ నా గుండెకాయ.. గజ్వేల్‌లో పోటీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష

**- రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** గత ఉప ఎన్నిక సందర్భంగా కేసిఆర్ ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు, కొంత మంది బానిసలు ప్రజాస్వామ్యాన్ని నలిపివేయాలని, ఉద్యమ బిడ్డ అయిన నా గొంతు నొక్కేయాలని వందల కోట్ల రూపాయల ఖర్చు పెట్టిన నన్ను ఓడకొట్టాలని చూసారని, హుజురాబాద్‌తో పాటు గజ్వేల్‌లో ప్రజలు నన్ను ఆధారిస్తున్నారని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ నేను శిఖండ మీద పొట్లడను.. మీ నియోజకవర్గంలో నిలబడి కొట్లడుతాను.. అని చాలెంజ్ చేసాను. ఆ చాలెంజ్‌ను అమలు చేసే కర్తవ్యంలో భాగంగా నా గుండెకాయలాంటి హుజురాబాద్‌లో పోటి చేస్తునే మా తెలంగాణ ప్రజలు కేసిఆర్‌ను ఓడగొట్టాలని ఇచ్చిన సంకల్పం ఏదైతే ఉందో ఆ సంకల్పాన్ని ఫుల్‌ఫిల్ చేయడానికి గజ్వేల్‌లో పోటీ చేస్తున్నానని అన్నారు. గజ్వేల్‌లో కూడా ప్రజలు నన్ను స్వాగతిస్తున్నారని, బే ఫికర్‌గా ఉండండి. బిడ్డ గెలిపించే బాధ్యత మాది అని వారు చెప్తున్నారు. హుజురాబాద్ బిడ్డలు నన్ను పువ్వుల్లో పెట్టుకుని కాపాడుకున్నారు. మీరు కూడా కాపాడుకుంట అంటే వస్తానని అనడంతో వారు ఆశీర్వదిస్తామని భరోసా ఇచ్చారు. హుజురాబాద్‌లో ప్రతి ఇంటితో 20ఏళ్ల బంధం నాది. గత కొద్ది కాలంగా వస్తలేదు అని అనుకుంటున్నారు. ఎమ్మెల్యే గెలిచిన నాకు గానీ, ఎంపిగా గెలిచిన బండి సంజయ్‌కి గానీ ఏ అధికారిక కార్యక్రమంలో భాగం కల్పించడం లేదు. కళ్యాణలక్ష్మి చెక్కుల దగ్గర నుంచి ప్రతి ఒక్కటి వారే పంచుతున్నారని, కేసిఆర్ ఎమ్మెల్యేలను, ఎంపిలను అవమానం పరుస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కాలంలో కేసిఆర్‌ను ఓడగొట్టి భారతీయ జనతా పార్టీని గెలిపించే సంకల్పం మా మీద ఉంది. మునపటిలాగా ఒక్క నియోజకవర్గానికి సంబంధించిన లీడర్ని కాదు.. 119 నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మా మీద ఉన్నదని, ప్రజలు మమ్మల్ని అర్ధం చేసుకుంటారని భావిస్తున్నానని ఈటల రాజేందర్ అన్నారు. 20ఏళ్లలో వాళ్ల కళ్లలో మెదిలిన బిడ్డను.. కాళ్లను కదిలిన బిడ్డను ఏనాడు లిక్కర్ బాటిల్ పంచకుండా ఐదు పైసలు బిల్ల పంచకుండా గెలిచిన బిడ్డను.. హుజురాబాద్‌లో ఏ ఇల్లుకు ఆ ఇల్లు ఎవరికి వారే అభ్యర్థులు లాగా పనిచేయడానికి సిద్దంగా ఉన్నారు. బయటకు కనిపించేది వేరు లోపల ఉన్నది వేరు.. నాకు పెన్షన్ పోతదేమో.. రైతుబంధు రాదేమో.. వీరు దుర్మార్గులు వారి జోలికి పోవద్దు అని అనుకుంటున్నారని, వాళ్ల గుండెల్లో నేను ఉన్నానని, వారి గుండెల్లో ధర్మం, న్యాయం ఉందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో నూటి నూరు శాతం రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించేది నన్ను మాత్రమే అనే విశ్వాసం ఉంది. అందుకే మా ఆడబిడ్డలకు, అన్నలకు, అవ్వలకు, యవకులకు, కార్యకర్తలకు, నాయకులకు వినమ్రంగా చేసే విజ్ఞప్తి.. మీరు కథనాయకులుగా నెల రోజులపాటు మీరు నిలబడ్డట్టుగా కష్టపడండి.. గెలిస్తే మీరు గెలిచినట్లు.. గెలిస్తే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం గెలిసినట్లు. గతంలో బాధ్యత తీసుకున్నట్టుగా ఈసారి కూడా గొప్పగా గెలిపించాలని చేతులెత్తి ప్రజలకు అభివాదం చేసారు. కార్యకర్తలందరూ సహకరించి, బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఈటల సతీమణి ఈటల జమున, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్‌రావు, శీలం శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, రాజేందర్‌లతో పాటు వందలాది పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజిమ్మల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ డిసిపి ఎం.చేతన, రిటర్నింగ్ అధికారి మధు మోహన్‌తో కలిసి పెద్ద మసీదు రోడ్డు నుంచి జెండా సెంటర్, కమాన్, అయ్యప్ప టెంపు, అమర్ నగర్, పెద్ద మసీదు వరకు కేంద్ర బలగాలతో నిర్వహించిన కవాతు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిపి ఆధ్వర్యంలో ప్రజలకు భరోసా కల్పించే విధంగా కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలు స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు, వారికి ధైర్యం కల్పించేందుకు కవాతు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, సిఐ అనిల్ కుమార్, ఎస్ఐ మహేందర్, పోలీసు అధికారులు, కేంద్ర బలగాలు తదితరులున్నారు.




## ముష్టికుంట్లలో అమ్మవారి ఊరేగింపు, నిమజ్జనం





*బోనకల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో మత్యాలమ్మ గుడి వద్ద కొలువైన ఉన్న కనకదుర్గ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఆదివారం రాత్రి సన్నాయి మేళం, భక్తుల కోలాటాలు, మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల నడుమ కనివిని ఎరుగని రీతిలో అమ్మవారి ఊరేగింపు సాగింది. విచిత్ర వేషధారణ, మ్యాజిక్ షో, డూప్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్‌ల డైలాగులు, స్టెపులతో ఆకట్టుకున్నారు. హిజ్రాల నృత్యాలు, యువతి, యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ ఊరేగింపులో భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమలు అందజేశారు. అనంతరం విజయవాడ కృష్ణానదిలో అమ్మవారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.

## బొగ్గు లారీల దుమ్ముతో ఇబ్బందులు

*బోనకల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త*



బొగ్గు లారీలో దుమ్ముతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ దుమ్ము వలన రైల్వే స్టేషన్ పక్కన ఉన్న స్కూల్, ఆఫీసులు, వ్యాపార సముదాయల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. ముఖ్యంగా శాంతి నిలయంలో ఉన్న మానసిక బాలికల ఆరోగ్య పరిస్థితి విషమంగా మారనుంది. సోమవారం ఉదయం బొగ్గు లారీలను శాంతి నిలయం నిర్వాహకురాలు ఆల్ఫీ సిస్టర్ అడ్డుకున్నారు. సంబంధితాధికారులు స్పందించి బొగ్గు లారీలను మండల కేంద్రంలో నిలిపేయాలని ఆమె కోరారు.

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను
# వినియోగించుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అవసరమైన ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కొనుటకు భారత ఎన్నికల కమీషన్ అనుమతించడం జరిగిందని జిల్లా ఎన్నికల కమీషన్ అనుమతించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖలు,ప్రభుత్వ రంగ కార్పొరేషన్లు,వివిధ మాధ్యమాల్లో పనిచేస్తున్న 13 అత్యవసర సర్వీస్ శాఖల్లోని ఉద్యోగులు వారి ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకొనుటకు 12డి ఫారంలో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.భారత ఏర్ పోర్టు అథారిటీ,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,భారత రైల్వే,ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో,దూరదర్శన్,ఆలిండియా రేడియో,విద్యుత్ శాఖ,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ,రాష్ట్ర రవాణా సంస్థ,ఫుడ్ అండ్ సివిల్ సప్లయ్,బిఎస్ఎన్ఎల్,పోలింగ్ రోజున కవరేజి చేసే మీడియా ప్రతినిధులు (భారత ఎన్నికల కమీషన్ ఆథరైజేషన్ పొందిన వారు) అగ్నిమాపక సర్వీసులు వంటి శాఖలలో పనిచేస్తూ ఎన్నికల విధుల్లో ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్ పద్దతిన ఓటు హక్కు వినియోగించుకొనుటకు నిర్ణీత ప్రోఫార్మలో నవంబర్ 8 లోగా సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఆయా శాఖల్లో పనిచేస్తున్న సిబ్బంది ధరఖాస్తులను నోడల్ అధికారులుగా నియమించబడిన అధికారులకు 12డి ఫారంలను ఆయా అధికారులు పరిశీలించి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.మీడియా ప్రతినిధులకు సంబంధించిన 12డి పారాలను జిల్లా పౌర సంబంధాల అధికారి జగిత్యాలకు అందజేయాలని తెలిపారు.ఈ అవకాశాన్ని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.




## అండర్ 14, 17 అథ్లెటిక్స్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:*

వచ్చేనెల 1, 2 తేదీల్లో ఉమ్మడి జిల్లా అండర్ 17 బాలబాలికల అథ్లెటికనస్ ఎంపికలను, అండర్ 14 బాలబాలికలకు అథ్లెటిక్స్, కబడ్డీ, హ్యాండ్‌బాల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డీఈవో వెంకటేశ్వరచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న అండర్ 17 క్రీడాకారులు 1వ తేదీ ఉదయం 9 గంటల్లోపు సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో హాజరుకావాలని, అండర్ 14 క్రీడాకారులు నవంబర్ 2వ తేదీన హాజరుకావాలని, ఈ పోటీల్లో పాల్గొనే అండర్ 17 క్రీడాకారులు ఈ విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న వారు 1.1.2007 తర్వాత జన్మించి ఉండవలెనని, 9,10 తరగతిలో చదువుతున్న వారు హెచ్‌ఎం ద్వారా స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్సు తీసుకొని రావాలని చెప్పారు.

## తెలంగాణ జనసమితి పార్టీకి ఆకుల సతీష్ రాజీనామా

*జనగామ టౌన్, అక్టోబరు 30 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రానికి చెందిన తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకుడు ఆకుల సతీష్‌కుమార్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆకుల సతీష్‌కుమార్ సోమవారం తెలంగాణ జనసమితి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కోదండరామ్‌కు తన రాజీనామా లేఖను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఏసీ నుంచి తెలంగాణ జనసమితి పార్టీ వరకు కోదండరామ్‌తో చేసిన సేవకు సంతోషంగా ఉందని, వ్యక్తిగత కారణాలు, వ్యాపార నిమిత్తం, పార్టీకి అనుకున్నంత న్యాయం చేయలేకపోతున్నందున పార్టీ రాష్ట్రనాయకునిగా, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీ జడ్పీటీసీ కిష్టయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

లింగాలఘణపురం మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ కిష్టయ్య ఇతర పార్టీ నాయకులు నలభైమంది బీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దండిగ అయిలయ్య, కొండేటి యాదగిరి, మేడుదుల మధు, మెట్టుభాస్కర్, సంబోజు లక్ష్మీనారాయణ, శంబోజు సత్యనారాయణ, దండిగ పర్వతాలు, బిట్ల వెంకటేశ్, పుట్ట బాలరాజు, సంబోజు రాజు, బైరిపాక భాష, కంచం శ్రీనివాస్, సంగి వెంకటేశ్, సాంగి కుమార్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, బోయిని రాజు, గుర్రం బాలరాజు, గ్రామశాఖ అధ్యక్షులు దండిగ సత్యనారాయణ, దండిగ మహేష్, కూకట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బలగాల కవాతు

*తరిగొప్పుల, అక్టోబరు 30 ప్రభాతవార్త :*



తరి గొప్పుల మండల కేంద్రంలో బీఎస్ఎఫ్ కేంద్ర బలగాల బృందం స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన చౌరస్తా మీదుగా పలు కాలనీల లో సోమవారం కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఎన్నికలలో స్వేచ్ఛ భంగం కలగకుండా పోలీసులు అండగా ఉంటారని తెలిపారు. నర్మెట సీఐ ఎం.సాయిరమణ, తరిగొప్పుల ఎస్ఐ దూదిమెట్ల నరేష్, నర్మెట ఎస్ఐ శ్రీకాంత్, బచ్చన్నపేట ఎస్ఐ సతీష్, పోలీసు సిబ్బంది తయ్యబ్‌అలీ, శ్రీనివాస్, కనకరాజు, భిక్షపతి, ప్రదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమీషనర్ నితేష్ వ్యాస్**

*కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:*




వచ్చేనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని కేంద్ర ఎన్నికలపసంఘం సీనియర్ డిప్యూటీ కమీషనర్ నితేష్‌వ్యాస్ అన్నారు. సోమవారం ఢిల్లీ నుంచి పోలింగ్ సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు అన్ని ఆర్వో కార్యాలయాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతీ అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందజేయాలని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ, బ్యాలెట్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెట్స్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటరు నమోదు ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ వినీత్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, ఏఎస్పీ పంకజ్ పరితోష్, అదనపు కలెక్టర్ రాంబాబు, సీజర్స్ కమిటీ అధికారులు మధుసూదన్ రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన పాయం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



మొరంపల్లి బంజర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటే శ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుని పొంగిలేటి శీనన్నకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండలంలోని మొరంపల్లి బంజర్ పంచాయతీలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి 100 మంది సోంపల్లి, మొరంపల్లి బంజర్, పంచాయతీ నుంచి పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరుతామన్నారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలకు ఎలాంటి లబ్ధి జరగడం లేదని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తేవడం ఖాయమన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలవిస్తృత ప్రచారం

*చర్ల ప్రభాతవార్త:*

భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం పరిధిలోని తిప్పపూరం, కిష్టాపురంపాడు, బత్తినపల్లి, చెన్నపురం, కమలాపురం, ఎర్రంపాడు తదితర గ్రామాల్లో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పొదెం వీరయ్యకి తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాల్మన్ రాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్ నాయుడు, లీలా ప్రసాద్, కల్లూరి నాగేశ్వరరావు, వీరభద్రం, గోపాల్‌రావు, చిట్టిబాబు, మల్లయ్య, సొడి నాగేశ్వరరావు, రాకేష్, ప్రశాంత్, సాయి కిరణ్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి టీడీపీ మద్దతు కావాలి

**-టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

తెలంగాణలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు టీడీపీ దూరంగా ఉంటుంది కాబట్టి మరోసారి భద్రాచలం నియోజకవర్గంలో వారి మద్దతు ఇవ్వాలని, కిందటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య విజయంలో కీలక పాత్ర వహించినటువంటి టీడీపీ నాయకులు, ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూడా పొదెం వీరయ్య గెలుపులో కీలక భూమిక వహించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు, నాయకులు ఒక పార్టీలో ఉండలేని వారని, స్థానికత గురించి మాట్లాడే నైతిక హక్కులు వారికి లేవని అన్నారు. భద్రాచలం నియోజకవర్గానికి ప్రథమపౌరుడు శాసనసభ్యుడు పొదెం వీరయ్య అని, ఆరు నెలల కాలం నుండి ఒక వ్యక్తి ఒక ప్రాంతంలో జీవించి ఉంటే ఆ వ్యక్తికి లోకల్ ఏరియా సర్టిఫికెట్ రెవెన్యూ డిపార్టుమెంట్ వారు ఇస్తున్నారని, కనీసం స్థానికత అంటే ఏంటో కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలియదని అన్నారు. గెలిచిన నాటి నుండి పొదెం వీరయ్య ఎన్ని రకాలుగా ప్రలోభాలకు గురి చేసినా నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం నిత్యం ప్రజల్లో ఉండి పోరాడడే తప్పించి ఏ రోజు కూడా పదవులకు, డబ్బుకు ఆశపడలేదన్నారు. భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరేలా రవికుమార్, పాల్గొన్నారు.

# సీపీఐ నాయకులు అధిష్టానం పిలుపు మేరకు సిద్ధంగా ఉండాలి

**-సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*సారపాక, ప్రభాతవార్త :*



భారత కమ్యూనిస్టు పార్టీ బూర్గంపహాడ్ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం సోమవారం సారపాక కాపర్తి భవన్‌లో పేరాల శ్రీనివాసరావు అద్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యదర్శి సాబీర్‌భాష, నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ .. పినపాక నియోజకవర్గంలో సీపీఐకి గెలుపు, ఓటములను శాసించే శక్తి సీపీఐకు ఉందని, గతంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా, సమితి ప్రెసిడెంట్‌గా, ఎంపీగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జడ్పీవైస్ చైర్మన్‌గా ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారని గుర్తుచేశారు. అలాగే అనేక గ్రామాలను నిర్మించి అభివృద్ధి చేశామన్నారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయుటకు సిద్ధంగా ఉండాలని, పొత్తుల్లో మనం మద్దతు తెలియజేసిన వారి కొరకు అందరూ కష్టపడి పనిచేయాలని, పొత్తులు కుదరని పక్షంలో ఒంటరిగా అయినా పోటీ చేయడానికి సిద్ధంగా దిశా నిర్దేశం చేశారు. గత ఎన్నికల్లో మోసం ఏసిన వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరరావు (లడ్డా), జిల్లా సమితి సభ్యుడు అలవాల సీతారామరెడ్డి, సబ్కాం నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి సిద్ధార్థ సుబ్బారె డ్డి, పాండవుల భిక్షం, ఏఐటీ యూసీ అధ్యక్షుడు ఎం.డీ. సాజిత్, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా నాయకుడు ఎస్కే జహీర్, సీపీఐ మండల నాయకుడు భూక్యా శ్రీను, బర్ల వెంకటేశ్వర్లు, ముదిగొండ బాలకృష్ణ, పేరం వెంకటేశ్వరరెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరరావు, మాజీ వార్డు సభ్యుడు భీమా, వాసు, సోడె శర్మ, చీకటి రాము, పుణ్యవాసులు, మోహన్‌రావు, ఏఐవైఎఫ్ నాయకుడు సుమంత్, సతీష్, సాయి, నగేష్, రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి సహకరించే స్థానిక అధికారులపై ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేస్తాం

**పాల్వంచ, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**



అధికార పార్టీకి సహకరించే స్థానిక అధికారులపై ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడినడ అన్నారు. సోమవారం తన స్వగృహంలో నిర్వహించిన సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కొందరు స్తానిక అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపద్యంలో అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు వార్డుల వారీగా లిక్కర్‌ను పెద్ద ఎత్తున డంప్ చేసునతన్నారని, వారికి సంబంధించిన బెల్టుషాపుల్లో భారీ ఎత్తున మద్యం అమ్ముతున్న ఆబ్కారీ శాఖ అటు వైపు కన్నెత్తి చూడటం లేదని, ఎన్నికల నిఘా కోసం ఏర్పాటు చేసిన టెంట్‌ల సాక్షిగా లిక్కర్ తరలి వెళునతన్న పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. నియోజకవర్గంలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు చెందిన 57 వార్డులకు 105 గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున డబ్బుల పంపిణీ జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు గంధం ప్రసాద్‌గౌడ్, మాలోత్ ప్రశాంత్ నాయక్, మురళీలు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**



రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం శేఖరం బంజర (లాలుతండా), సోనియా నగర్‌కు చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు కొందరు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా శేఖరం బంజరలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సక్రు నాయక్, పసునూరి రవి, భావ్‌సింగ్ నాయక్, బాలాజీ, సూర్య, డీఎస్ బాషా, రమ, ప్రమీల, లక్ష్మీ, నాగమణి, సతీష్, రామారావులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తలు సర్దార్ పుటం పురుషోత్తంరావు, బత్తినీడి ఆదివిష్ణుమూర్తి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ పాల్వంచ పట్టణ శాఖ అద్యక్షుడు రాజుగౌడ్‌లు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రావాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగారశిక్ష

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**

గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం పట్టణ ఎస్సై రాంబాబు తన సిబ్బందితో 24.2.2019న వాహనాలు తనిఖీ చేస్తుండగా కుంట నుంచి విజయవాడ వెళ్లే బస్సులో ఒరిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరికి చెందిన మడకం దేవా, సోనా, గణేష్ మండల్, తమిళనాడుకు చెందిన తానే, రంజిత్‌లు ఒరిస్సాలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాద్, విజయవాడలో అమ్మడానికి తరలిస్తున్నారు. వారి వద్ద నుంచి 63.400 కిలోల గంజాయి ప్యాకెట్లు పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో తమిళనాడుకు చెందిన రంజిత్ చనిపోయాడు. కోర్టులో ఏడుగురు సాక్షులను విచారించారు. దేవా, సోనా, గణేష్ మండల్‌పై నేరం రుజువు కాగా ముగ్గురికి ఒక్కొక్కరికి పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, వారందరికీ రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం

**కొత్తగూడెం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**



జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెల (అక్టోబర్) సందర్భంగా సింగరేణి కార్పోరేట్‌లోని వివిధ డిపార్ట్‌మెంట్లలో పనిచేసే అధికారులకు, ఉద్యోగులకు కేసీవోఏ క్లబ్‌లో సోమవారం సైబర్ సెక్యూరిటీ అంశంపై కార్పోరేట్ ఐటీ, హెచ్‌ఆర్‌డీ డిపార్ట్‌మెంట్ల సంయుక్తంగా అవగాహన కార్యక్రమం కల్పించారు. జీఎం ఐటీ రాంకుమార్‌రావు, డీజీఎం శ్రీనివాసరావులు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుత కాలంలో అందరూ తమ వృత్తులలో ఆర్థిక లావాదేవీల కోసం మొబైల్, కంప్యూటర్ల ద్వారా ఇంటర్నెట్‌ను ఉపయోగిస్తున్నారని, ఈ క్రమంలో కొంత మంది సైబర్ మోసం ద్వారా మన గోప్యమైన వివరాలను సంపాదించి చాలా మందిని మోసం చేస్తున్నారని, మన కోల్ ఇండస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ నెలను జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెలగా పరిగణించే కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఉద్యోగులకు సైబర్ సెక్యూరిటీ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని అన్నారు. డీజీఎం ఐటీ శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, జీఎం ఈఅండ్‌ఎం రామచంద్రమూర్తి, డీజీఎం రఘుకుమార్, ముకుంద సత్యనారాయణ, హరప్రసాద్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వ్యక్తిఆత్మహత్యకు కారణమైన ఇద్దరికి జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**

వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరికి జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి భానుమతి సోమవారం జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... అశ్వాపురం మండలం గొందిగూడెంకు చెందిన కాక లక్ష్మణ్‌రావు 2020 జూలై 22న తన ఫిర్యాదులో తన కుమారుడు కాక నవీన్ చావుకు ఎలుకలగూడెంకు చెందిన చంటిబాబు, జంపన్నలు కారణమంటూ ఫిర్యాదు చేశారు. దర్యాప్తు అనంతరం కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. చంటిబాబు, జంపన్నలపై నేరం రుజువైందని పేర్కొంటూ ఇద్దరికి భారత శిక్షాస్మృతి ప్రకారం మూడు సంవత్సరాలు సాధారణ కారాగార శిక్ష, రూ.3 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## దగాకోరు కేసీఆర్‌కు ఇవి చివరి గడియలు

### - సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం

**పాల్వంచ, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**

పేద ర్రపజల గొంతుకను చట్టసభల్లో వినిపించేందుకు ఎర్రజెండా ప్రజాప్రతినిధులేనని, ఈ ఎర్రజెండాను చట్టసభకు పంపాల్సిన బాధ్యతను అన్ని వర్గాల ప్రజలు స్వీకరించాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం అన్నారు. పాల్వంచ సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రంలో విచ్చలవిడిగా పాలన సాగిందని, పేదల పక్షాన గొంతు విప్పే నాధుడే కరువయ్యాడని అన్నారు. మందబలంతో అరకొరగా ఉన్న ప్రతిపక్షాల గొంతు నొక్కి ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. కుర్చీని పదిలం చేసుకునేందుకు ఇబ్బంది ముబ్బడిగా సంక్షేమ పథకాల పేరుతో మేనిఫెస్టో విడుదల చేశారని, గత రెండు పర్యాయాల పాలనలో సంక్షేమ పథకాల అమలులో చతికలబడిన కేసీఆర్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మభ్యపెట్టి గద్దె ఎక్కేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈసమావేశంలో వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, సన్నగారపు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, వనపర్ల జకరయ్య, ఎండీ పాషా, రేగు కృష్ణమూర్తి, హేమలత పాల్గొన్నారు.







## మద్యానికి డబ్బులు లేవని కన్నతల్లితో గొడవకు దిగిన అన్న

### -ఘర్షణలో అన్నను హతమార్చిన తమ్ముడు

**ములకలపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త :**



మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వాలని కన్నతల్లితో గొడవ పడుతున్న అన్నను తమ్ముడు హతమార్చిన సంఘటన మండల పరిధిలోని మొగరాలగుప్పలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మొగరాలగుప్ప గ్రామానికి చెందిన కీసరి పొట్టి, బల్లెమ్మ దంపతులకు కీసరి రామారావు, కీసరి వెంకటేష్‌లు ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు కీసరి రామారావు(32) మద్యానికి బానిసై పనిపాట లేకుండా తిరుగుతూ మద్యం కోసం తల్లిదండ్రులను వేదిస్తుండేవాడు. ఈ క్రమంలో మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వాలని ఆదివారం రాత్రి కన్నతల్లితో గొడవపడుతుండగా చిన్న కుమారుడు వెంకటేష్ అన్నను వారించే ప్రయత్నం చేశాడు. ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. దీంతో కోపంతో వెంకటేష్ తన అన్న రామారావు తలపై కట్టెతో బలంగా మోదాడు. దీంతో తీవ్రంగా గాయపడిన రామారావు అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు ఎస్సై సాయికిషోర్‌రెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**



బూర్గంపాడు మండలంలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో స్వదేశి అభివృద్ధి సంస్థ వారి సహకారంతో రూప్లా ఆధ్వర్యంలో స్పోర్ట్స్‌కి సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. వాలీబాల్ నెట్ పోల్స్ 2, నెట్ 1, రెండు బాల్స్, టెన్నీకాయిట్స్ 10, స్కిప్పింగ్ రూబ్స్ 10, క్యారంబోర్డ్స్ 2, చెస్‌బోర్డులు 2, ఖోఖో పోల్స్ 2, సెటిల్ బ్యాట్స్ 10, కాక్స్ 1 బాక్సు, స్నేక్ బోర్డ్స్ 2 వస్తువులను అందించారు. డాక్టర్ కపిల్ శర్మ, డాక్టర్ అర్చన, హెల్త్ వలంటీర్ సోడి గంగా, హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:**



రైతాంగ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో పాల్వంచ తహసీల్దార్ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ... రైతు పండించినపంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రతీ పంచాయతీ పరిధిలో రైతుల కోసం ప్రభుత్వ గోడౌన్ ఏర్పాటు చేయాలని, రైతు పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని, దళారులను అరికట్టాలని, పేద రైతులందరికీ పంటల బీమా వర్తింపజేయాలని అన్నారు. రాయబారపు వెంకటేశ్వర్లు, సురేష్, తులసి, అర్జున్, చుక్కారావు, మనోజ్‌లు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

**-హ్యాట్రిక్ విజయం ఖాయం**

**-ప్రభుత్వ విప్ రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 ః** అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం అని ఈ శాసన సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం ఖాయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని మరో మారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలకు అన్ని పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో 15 కుటుంబాలు చేరిక..**

మణుగూరు మండలంలోని బుగ్గ గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్‌కు చెందిన 15 కుటుంబాల వారు సోమవారం మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబి కండువా కప్పి అందర్నీ సాదరంగా రేగా కాంతారావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఫిజియోథెరపీ క్యాంపును సందర్శించిన జిల్లా కో ఆర్డినేటర్

**జూలూరుపాడు, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:** మండలంలోని జూలూరుపాడు ఎంపీపీ స్కూల్‌లో దివ్యాంగ పిల్లల కోసం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపును జిల్లా కో ఆర్డినేటర్ సైదులు సందర్శించారు. మన మండలంలో ఉన్నటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వారి అవసరాలను గుర్తించి జరుగుతున్నటువంటి మండలంలోని ప్రతివారం ఫిజియోథెరపీ క్యాంపు సోమవారం రోజు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపుకు మండలంలో ఉన్నటువంటి పోలియో ఆర్థోపెడిక్ హ్యాండీక్యాప్డ్ పిల్లలను ప్రతీ సంవత్సరం ఐఈఆర్‌పీల ద్వారా గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఇంకా మండలంలోని సర్టిఫికెట్ లేని పిల్లలు సదరం సర్టిఫికెట్ లేని వారు ఎవరైనా ఉంటే జిల్లాలస్థాయిలో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రీసోర్స్ పర్సన్‌లుగా ఆర్. సాంబశివరావు, జే.శ్రీనివాస్, హెచ్ఎం గీతా, సీనియర్ ఉపాధ్యాయులు భాస్కర్, ఫిజియోథెరపిస్టు జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## హెలీప్యాడ్‌ను పరిశీలించిన ఎంపీ వద్దిరాజు

**కొత్తగూడెం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ వచ్చే నెల 5వ తేదీన కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో హెలీప్యాడ్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పరిశీలించారు. బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని, ఆయన హెలీక్యాప్టర్ ద్వారా కొత్తగూడెం చేరుకోనున్నందున పట్టనంలోని ప్రగతి మైదానంలో హెలీప్యాడ్ ఏర్పాటు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మైదానాన్ని ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యేనయ వనమాలతో పాటు బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్తలు సర్దార్ పుటం పురుషోత్తంరావు, బత్తినీడి ఆది విష్ణుమూరినత, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభను విజయవంతం చేయండి



**- వనమాను గెలిపించి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా కూర్చోబెట్టడమే లక్ష్యం**

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**కొత్తగూడెం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:** బీఆర్ఎస్ సభను విజయవంతం చేయడం, వనమా ను గెలిపించడం... కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా కూర్చోబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేద్దామని, పనిచేసే వారిని సీఎం కేసీఆర్ తప్పక గుర్తిసానతరని, ప్రాధాన్యత ఇస్తారని, సభలో కార్యకర్తలు, ప్రజలకు ఎటువంటి అసౌకరయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృదినద చేసిన కేసీఆర్ బాటలోనే నడుస్తూ మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. గులాబీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సభను దిగ్విజయం చేయడం, వెంకటేశ్వరరావును గెలిపించి తిరిగి అసెంబ్లీకి పంపించడం, కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎంగా కూర్చోబెట్టేందుకు మనమందరం చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేద్దామన్నారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఉపేక్షించబోమని, బీఆర్ఎస్ కోసం కష్టపడి పనిచేసే వారి వివరాలు తనతో పాటు పార్టీ పెద్దలందరికీ ఎప్పటికప్పుడు తెలుస్తుందని తప్పకుండా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కోనేరు సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, కాసుల వెంకట్, మండె వీరహన్మంతరావు, జేవీఎస్ చౌదరి, బీమా శ్రీధర్, భూక్యా రాంబాబు, కొత్వాల శ్రీనివాసరావు, బత్తుల వీరయ్య, లక్కినేని సత్యనారాయణ, రాజుగౌడ్, పూసల విశ్వనాథం, శ్రీరాంమూర్తి, తొట్టి వెంకటేశ్వర్లు, కంభంపాటి దుర్గాప్రసాద్, బరపటి వాసుదేవరావు, రజాక్, అనుదీప్, కాంపెల్లి కనకేష్ పటేల్, శ్రీనివాస్, ఉమర్‌లు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లు పరిశీలించిన ఆర్వో ప్రతీక్‌జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 ః**



పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం కేంద్రంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సోమవారం ఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావుతో కలిసి పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బంధీగా ఉండాలని ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా అన్ని రకాల నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో, మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని పలువురు పుర ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంకు చెందిన పలువురు పుర ప్రముఖులను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కలిసిన వారిలో రేఖల భాస్కర్ కుటుంబం, సీనియర్ నాయకుడు జహీర్ అలీ, మందడపు బ్రహ్మారెడ్డిల ఇంటికి వెళ్లి వారిని కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలిపి బీఆర్ఎస్ పార్టీకి తమ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, టూ టౌన్ ఇంచార్జి కాటా సత్యనారాయణ బాబ్జీ, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి, గుర్రం తిరుమలరావు, దేవత అనిల్, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, కార్పొరేటర్ వెంకట్‌కుమార్, బుడిగం శ్రీనివాస్, నాగండ్ల కోటి, పాలెపు రమణ, కణతాల నర్సింహారావు పాల్గొన్నారు.



## పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 ః** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పినపాక ఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో సోమవారం పీవోలు, ఏపీవోలకు శిక్షణ తరగతులు



నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో సుమారు 250 మంది పీవో, ఏపీవోలకు ఈవీఎంలతోపాటు తదితర అంశాలపైన ఆర్వో ప్రతీక్‌జైన్, మాస్టర్ ట్రైనీస్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్వో, మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి పువ్వాడను గెలిపించండి



**-బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

గత 10 సంవత్సరాల కాలంలో ఖమ్మం నియోజకవర్గం రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని, దీనిని కొనసాగించేందుకు మూడోసారి కూడా అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పువ్వాడ అజయ్ కుమార్‌ను గెలపించి హ్యాట్రిక్ వియాన్ని అందించాలని, ఆ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ కోరారు. ఈ మేరకు ఆయన ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46, 47 డివిజన్‌లలో ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్రీ టౌన్ ప్రాంతంలో గతంలో దీర్ఘకాలిక సమస్యలు ఎన్నో పువ్వాడ నాయకత్వంలో పరిష్కరించబడ్డాయని తెలిపారు. ముఖ్యంగా మురికికూపంగా ఉన్న గొల్లపాడు కాలువను ఆధునీకరించి ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందించే పార్కులు, జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రోడ్లు, డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, ప్రధాన కూడళ్ల ఆధునీకరణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. వీరితో పాటు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ స్కీంలు కూడా వర్తింప చేయడం జరిగిందని వివరించారు. ఇలా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న పువ్వాడ అజయ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ కార్యకర్తలు కూడా ప్రభుత్వ పనితీరుని, మ్యానిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేసి అజయ్ గెలుపుకు కృషి చేయాలని, తద్వారా పార్టీ ప్రభుత్వం మూడవసారి ఏర్పాటు చేసేందుకు బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, 47వ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్న మల్లేశం, ఎస్‌కె.జానీమియా, 46వ డివిజన్ నాయకలు దేవర వెంకన్న, ఎస్.ఉప్పలయ్య, జి.నాగులు, టి.భాస్కర్, రమేష్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.






# డెంగ్యూ నియంత్రణ చర్యలు పకడ్భందీగా చేపట్టాలి

**డెంగ్యూ నియంత్రణ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

ఖమ్మం, అక్టోబర్ 30, ప్రభాతవార్త ః

డెంగ్యూ నిమంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధకారులతో డెంగ్యూ నిమంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో జనవరి,2023 నుండి ఇప్పటి వరకు 24363 నమూనాలు పరీక్షించగా, 418 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైనట్లు తెలిపారు. డెంగ్యూ పాజిటివ్ కేసులు పాజిటివ్ వచ్చిన వారికి చికిత్స అందించి, ఆ కేసు ఇంటి లోపల, బయట పరిసరాల్లో పైరిత్రం పిచికారీ చేయించి, వ్యాధి ప్రజలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. పాజిటివన వచ్చిన వారి చుట్టు ప్రక్కల ఇంటింటికి సర్వే చేసి శాంపిల్స్ సేకరించి లక్షణాలను గుర్తించేందుకు పరీక్షలు చేయాలని, తద్వారా డెంగ్యూకి గురైన ఇంటితో పాటు చుట్టూ ప్రక్కల ఇళ్లల్లో కూడా వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పాజిటివ్ ప్రాంతంలో ప్రత్యేక వైద శిబిరాన్ని నిర్వహించాలన్నారు. దోమల నిమంత్రణలో వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చాని ఆయన తెలిపారు. ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రై డేలుగా పాటించాలని, ఆ రోజుల్లో ఇల్లు , ఇంటి పరిసరాలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, ఇంటిలో ఉన్న నీటి తొట్టెలు , సిమెంట్ కుండీలు, డ్రమ్ములలో ఉన్న నీటిని మొత్తం పారబోసి, శుభ్రంగా కడిగి, ఆరబెట్టినా తరవాత నీరు నింపుకోవాలన్నారు. దీనివల్ల ఈడిస్ దోమ జీవిత చక్రానికి అంతరాయం ఏర్పడి, లార్వాలు అంతరిస్తాయన్నారు. ఫాగింగ్ చేయాలని, ఫీవర్ సర్వే చేపట్టాలని ఆయన తెలిపారు. దోమల నియంత్రణలో ప్రజలు పాలుపంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనికిరాని గుంతలను లో తట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి, నీరు నిల్వ కాకుండా చూడీలన్నారు. దోమల నివారణకు యాంటీ లార్వా కార్యాచరణ చేయాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని, పాగింగ్ నిర్వహించడం ద్వారా దోమల వృద్ధిని కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జెడ్పి సిపిఓ వివి అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు మునిపిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి సైదులు, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు, అధికారులు పాల్గొన్నారు.



## కమనీయం.. రమణీయం రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలా లను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహ త్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వాచన జరిపికళ్యాణతంతును కన్నుల పండువగా నిర్వహించారు.

## 12 కిలోల నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఉదయం కూనవరం చెక్ పోస్ట్ వద్ద పీవీఎన్ రావ్ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటకు చెందిన ప్రభు, మంజునాథ్‌లు హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఉంటూ మోటార్ సైకిల్‌పై 12 కిలోల గంజాయిని ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోని సీలేరు పరిసర ప్రాంతాలలో ఆనంద్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్‌లో సాయి కిరణ్‌కు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఈ పట్టుబడిన ఇద్దరు నిందితుల వద్ద నుండి 12 కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోనులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ 3.45 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ప్రభు, మంజునాథ్ ఇద్దరు నింధితులను రిమాండ్‌కు తరలించడం జరిగింది.

## పార్టీ శ్రేణుల్లో జోష్ నింపడానికి బైక్ యాత్ర



**-అంగవైకల్యాన్ని సైతం లెక్క చేయకుండా ఉమ్మడి 10 జిల్లాల్లో పర్యటన**

**-సోమవారం ఖమ్మంకు చేరుకున్న యాత్ర**

**-బీఆర్ఎస్ అభ్యర్థిని కలిసిన మహేష్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వీరాభిమాని, దివ్యాంగుడు డి.మహేష్ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 10 జిల్లాల్లో బీఆర్ఎస్ విజయాన్ని కాంక్షిస్తూ సారే కావాలి, కారే రావాలి అంటూ జన చైతన్య యాత్ర బైక్ యాత్రలో భాగంగా సోమవారం ఖమ్మం నగరానికి చెరుకున్న లింగాపూర్ తండా మేడ్చల్ జిల్లాకు చెందిన మహేష్ రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్‌ని కలిసి మద్దతు తెలిపారు. వచ్చేది బీఆర్ఎస్ పార్టీయే అని, ఇక్కడ కాంగ్రెస్ నుండి పోటీలో ఉన్న తుమ్మల బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కి నమ్మకద్రోహం తలపెట్టి కేవలం పదవి కాంక్షతోనే కాంగ్రెస్ లో చేరారు అని మహేష్ ఆరోపించారు. బీఆ ర్ఎస్ గెలుపు కోసమే జిల్లాల పర్యటన ద్వా రా కార్యకర్తల్లో జోష్ నింపడానికి నా లాంటి దివ్యాంగులతో పాటు అనేక రంగా లలో ఉన్న పేదవారికి చేయూ తనిస్తున్న దర్కిలా అంగవైకల్యాన్ని సైతం లెక్క చేయకుండా యాత్ర చేస్తున్నని చెప్పారు. అంతిమ విజయం బీఆర్ఎస్‌దే, జై తెల ంగాణ, జై కేసీ ఆర్ అంటూ నినాదాలతో ముందుకు కదిలారు.

## తులిశమ్మకు ఘన నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం బీఆర్ఎస్ నాయకుడు సరుపుడి సతీష్, సరిపుడి గోపి సందేశ్ నాయనమ్మ సరిపుడి తులిసమ్మ మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె సంతాప కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్లు చిరుమామిళ్ళ లక్ష్మి, కొత్తపల్లి నీరజ, పైడిపల్లి రోహిణి, జాబిశెట్టి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.




# టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయండి

**-మణుగూరు ఏరియా**

**టీబీజీకేఎస్ బ్రాంచి**

**ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :*




వచ్చే నెల 2న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) జనరల్ బాడీ సమావేశం స్థానిక పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన సోమవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయం జయశంకర్ సార్ భవన్ నందు జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు, సింగరేణి ఎన్నికల్లో గులాబి జెండా విజయకేతనం ఎగురవేసేందుకు కార్మిక వర్గాన్ని చైతన్యపరిచే దిశగా రాష్ట్ర నాయకత్వం దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్యలు హాజరవుతారని అన్నారు. పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, విశిష్ట అతిథులుగా హాజరవుతారని వారితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, బానోతు కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :*



మణుగూరు పట్టణం ప్రముఖులు, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు భానుమతి మనవరాలు ఊయ్యాల వేడుకకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై అంక్షింతలు వేసి చిన్నారిని ఆశీర్వదించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టోలో అన్నివర్గాలకు సమన్యాయం

*అశ్వాపురం,అక్టోబర్30,ప్రభాతవార్త.*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేకూర్చినట్లు ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని మిట్టగూడెం, బట్టీలగుంపు, కుమ్మరిగూడెం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా కేసీఆర్ పాలనలో పల్లెలు అభివృద్ధిపథంలో దూసుకెళ్తున్నాయని, సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నమ్మితే ప్రజలు మోసపోతారని తెలిపారు. నవంబర్30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో పినపాక శాసపసభ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయురాలు మృతి

*పినపాక, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామానికి చెందిన ఎంపిపిఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు అనూరాధ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. గత కొద్ది రోజుల నుంచి ఆమె అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారు. ఆమె మృతి పట్ల టిఎస్‌టిఎఫ్ పినపాక శాఖ తరుపున సానుభూతి తెలిపారు.

## టిక్యతండాలో కాంగ్రెస్‌లో చేరికలు

*పెద్దవంగర, అక్టోబర్30, ప్రభాతవార్త*

మండలంలోని టిక్యతండావాసులు సోమవారం మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రశేపెట్టిన ఆరు గ్యారెంటి కార్డులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో ధరావత్ చంద్రు, శంకర్, రమేష్, హచ్చమ్మ, నెహ్రు, రాజేందర్‌లు ఉన్నారు.

## మా సమస్యలు పరిష్కరిస్తేనే ఓటు వేస్తాం

**మణుగూరు మున్సిపాలిటీ కుంకుడుచెట్ల గుంపు గ్రామస్తులు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :*



మా సమస్యలు పరిష్కరిస్తేనే ఓటు వేస్తామని మణుగూరు మున్సిపాలిటీలోని కుంకుడుచెట్ల గుంపు గ్రామస్తులు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని కుంకుడుచెట్ల గుంపు గ్రామస్తులు తమ గ్రామ సమస్యలు పరిష్కరించేంత వరకు ఎన్నికలు బహిష్కరిస్తున్నామని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రేగా కాంతారావు, గతంలో పని చేసిన పాయం వెంకటేశ్వర్లులకు తమ సమస్యలు విన్నవించిన పరిష్కారం కాలేదని అన్నారు. తమ గ్రామం మున్సిపాలిటీనా ? లేక గ్రామపంచాయతీనా ? అని ఆవేధన వ్యక్తం చేశారు. 18 సంవత్సరాలుగా మా గ్రామ సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. మున్సిపాలిటీలో ఎన్నికలు లేవు సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పని లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. మేము శాసన సభ ఎన్నికల్లో పాల్గొనాలంటే శాసన సభ ఎన్నికలతోపాటు మా గ్రామాన్ని గ్రామపంచాయతీగా మార్చి స్థానిక సంస్థల పేరుతో ఎన్నికల ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గనెబోయిన ముత్తయ్య, సోలం శంకర్, పూనెం నాగరాజు, పాయం కార్తిక్, గనెబోయిన నాగేశ్వరరావు, బోడయ్య, కోంద్రు బాయమ్మ, అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలతో పాయం భేటి

*పినపాక, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పార్టీ గెలుపు కోసం అందరూ సమిష్టిగా పని చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి , మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారంలో గల జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ పార్టీలోకఇ కొత్తగా వచ్చే వారిని సాదారంగా ఆహ్వానిస్తూ ప్రత్యర్థి బిఆర్ఎస్‌పై అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో భాగంగా నేటి వరకు పార్టీ కార్యకర్తలో, నాయకుల్లో ఉన్న సందేహాలను రామనాథం పాయంకు వివరించగా పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో నూతనంగా చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. సీనియర్‌నాయకులు మైనార్టీ అధ్యక్షులు మదార్ సాహెబ్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు జాడి రాంబాబు, కొమరం రమేష్, పొనుగోటి చంద్రరరావు, యాలం బుచ్చిబాబు, కొంబత్తిని శ్రీను, వీరముష్టి మురళీ, బోడ రమేష్, యాకుబ్ పాషా, యూత్ ఉప అధ్యక్షులు చందా వరప్రసాద్, ఎన్ఎస్‌యుఐ మండలాధ్యక్షులు కొడిరెక్కల సాయికుమార్, సోషల్ మీడియా ఇంచార్జి అచ్చ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుకు నేడు తుదిగడువు

*అశ్వాపురం,అక్టోబర్30,ప్రభాతవార్త.*

నవంబర్ 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటు వేసేందుకు నూతన ఓటర్లకు నేడు తుదిగడువని తహాశీల్దార్ ఎం రమాదేవి తెలిపారు. ఓటర్ల జాబితా రెండో ప్రత్యేక సవరణ కార్య క్రమంలో భాగంగా ఇటీవల ప్రకటించిన తుది జాబితాలో పేరు ఇతర వివరాలు తప్పుగా ముద్రించినా, అడ్రస్ మారినా నేడు సరి చేసుకోవచ్చని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుకోసం ఫారం-6, ఇతర వివరాల దిద్దుబాటు కోసం ఫారం-8ను సమర్పించి ఓటు వినియోగించుకోవచ్చని తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ 20 కుటుంబాలు

**గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి**

**విప్ రేగా కాంతారావు**

*పినపాక, అక్టోబర్ 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలంగాణ రాష్ట్ర విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. గతంలో ఎన్నడు జరగని అభివృద్ధి పదేళ్లల్లో చేసి చూపిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు బలమన్నారు. పర్యటనలో భాగంగా మల్లారం పంచాయతీకి చెందిన సర్పంచ్ కొమరం రాధాబాయి భర్త నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో విషయం తెలుసుకుని పరామర్శించారు. అనంతరం గోపాలరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొలిశెట్టి నర్సింహారావు ఇంట్లో పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. గ్రామాల్లో మ్యానిఫేస్టో కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తూ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పగడాల సతీష్, పోలిశెట్టి సత్తిబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, సీనియర్ నాయకులు దాట్ల వాసు బాబు చింతపండు సత్యం, బుల్లిబాబు, స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కారుగుర్తుకు ఓటేసి...అభివృద్ధికి బాటలు వేద్దాం

## -పట్టణంలో ఎమ్మెల్యే హరిప్రియ విస్తృత ప్రచారం

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): వందేళ్ల చరిత్రగల ఇల్లెందు పట్టణం అభివృద్ధికి నోచుకుందంటే కేవలం భారాస పాలనలో సీఎం కేసీఆర్, పురపాలక శాఖామాత్యులు కేటీఆర్ సహకారంతోనే సాధ్యమైందని మళ్లీ కారుగుర్తుకు ఓటేసి గెలిపిస్తే పట్టణాభివృద్ధి మరింత జరుగుతుందని ఎమ్మెల్యే, భారాస అభ్యర్థి బాణోత్ హరిప్రియహరిసింగ్ నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని 1, 2, 22, 23,24వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ గడిచిన తొమ్మిదేళ్లలో భారాస ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రస్తుత మ్యానిఫెస్టో గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లెందు పట్టణం రాష్ట్రంలోనే నెం.1స్థానంలో నిలిచిన విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి





కేటీఆర్ల చొరవతో వందల కోట్లను పట్టణాభివృద్ధికి కేటాయించడంతో పాటు మిషన్ భగీరథ నీటిని ఇంటింటికి అందిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుతో ప్రజలకు ఒనగూరేదేమీ లేదని కేవలం ఎన్నికల సమయంలో బూచిగామాత్రమే చూపించి ఓట్లు దండుకునే కుట్రలు చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇల్లెందు పట్టణ ప్రజలు ఎంతో ఆలోచనా శక్తిపరులని పట్టణంలోని ప్రతి వార్డును చూస్తే సీసీ రహదారులు, మురుగకాలువలు ఇంటింటికి నల్లాలతో పరిఢవిల్లుతున్నాయన్నారు. ఇల్లెందు ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాయమాటలతో ఓట్లు అడిగేందుకు వచ్చేవారికి ఓట్ల రూపంలో సరైన బుద్దిచెప్పాలని పేర్కొన్నారు. ప్రచారంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, వైస్ ఛైర్మన్ జానీపాషా,కొక్కు నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు వార రవి, కటకం పద్మావతి, గిన్నారపు రజిత, మేకల శ్యాం, పార్టీ మహిళా కమిటీ పట్టణ అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మోసపూర్తి వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: కోరం

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే, జడ్పీఛైర్మన్ కోరం కనకయ్య కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇల్లెందు పట్టణంలోని ప్రతి వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డులపై



అవగాహన కల్పించాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలన్నీ కేవలం మాటలకు మాత్రమే పరిమితమయ్యాయని మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న విషయం ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. ఇల్లెందులో గడిచిన రెండు దఫాలుగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన నియోజకవర్గ ప్రజలు మూడోసారి సైతం కాంగ్రెస్‌ను గెలిపించి భారసకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియేల్, జాఫర్, లింగంపల్లి శ్రీనివాస్, శంకర్, ఐఎన్టీయూసి నాయకులు లింగాల జగన్నాథం, మహబూబ్, హైజాక్, జెట్టి కిషోర్, సయ్యద్‌మియా, పత్తి స్వప్న, జీవి భద్రం, నంద కిషోర్, వెంకటనారాయణ, చిన్న శ్రీను, కొడూరు చిన్నా, నిలపు రమేష్, పెద్దినేని హరినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

............

# బిఆర్ఎస్‌లో చేరిన 40 కుటుంబాలు

వైరా రూరల్, అక్టోబర్30,(ప్రభాతవార్త): వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన పఠాన్ కరీముల్లా ఆధ్వర్యంలో 40 కుటుంబాలు సోమవారం వైరాలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్ వారికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు అమలు, కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టో ఆకర్షితులై మదన్‌లాల్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేర్చడం జరిగిందని అన్నారు. అనంతరం బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో చూసి ప్రతిఒక్కరూ సంతోషపడుతున్నారని తెలిపారు. చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకానికి పెద్ద పీఠ వేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని తెలిపారు. ఎన్నికల సమయంలో వచ్చి కొందరు మాయమాటలు చెప్పిన ప్రజలను మోసం చేయాలని చూస్తున్నా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు. వ్యవసాయ రంగం పట్ల అవగాహన లేని కాంగ్రెస్ పంటలు సాగుకి మూడు గంటల కరెంటు సరిపోతుందని అన్ని చెబుతున్నారు. దేశానికి వెన్నుముక అయిన అన్నదాతలు గమనించాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేశారని, నిరంతరాయంగా ఉచిత విద్యుత్ వ్యవసాయానికి అందిస్తున్నారని, ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతిగా ఉండి వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి అండగా ఉండి మీ అందరి సహకారంతో ముందుకు పోదాం అన్నారు. ఈ రాష్ట్రానికి మరల మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చేయాలని, కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ



అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత కృష్ణమూరినత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, మహిళా పట్టణ అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, మేదరమెట్ల శ్రీనివాసరావు, మేడూరి రామారావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, మాచర్ల ఆదినారాయణ, తాటిపూడి, రెబ్బవరం సర్పంచ్‌లు బట్టా భద్రయ్య, సాదం రామారావు, మిట్టపల్లి సత్యంబాబు, ఇరుపార్ల్పు భాస్కర్ రావు, కామినేని శ్రీనివాసరావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, అయోధ్య, గుజ్జర్లపూడి దేవరాజు, కోసూరి రామకృష్ణ, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, గుగులోతు శివ, దొంతెబోయిన గోపి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి నాయకులతో ఎన్నిల వ్యూహం చర్చ

ఇల్లందు,అర్బన్ అక్టోబర్30, (ప్రభాతవార్త): త్వరలో జరిగే ఎన్నికల్లో బిజేపి అనుసరించాల్సిన అంశాలపై ఇల్లందు నియోజకవర్గ బిజేపి ఎన్నికల పర్యవేక్షకుడు, ఎంఎల్‌సి సతీష్ అభ్యర్థిరవీందం "నాయక్, పట్టణ,మండల బిజేపి నాయకులతో చర్చలు జరిపారు.సోమవారం వారి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి సమీక్ష సమావేశంలోఇల్లందులో బిజేపి గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలు,నాయకులు,కార్యకర్తల బాధ్యతల పై చర్చించారు.టిక్కెటు ఆసించి నిరాశ చెందిన అభ్యర్థులతో సైతం చర్చలు జరిపి వారిని బుజ్జగించి పార్టీ గెలుపుకోసం పని చేసేలా చర్చలు జరుగుతున్నయన్నారు.ఏదిమైన పార్టీ నిర్ణయానికి కట్టుబడిగెలుపుకోసం పనిచేయాల న్నారు. ఈ సమావేశంలో బిజేపి నాయకులు రామాచందర్‌నాయక్,సంజీవ్‌రెడ్డి,నాగరాజు,మాధ



వ్,సురేందర్‌నాయక్,సుచిత్ర,శ్రీనివాస్,అశోక్,వెం కటేశ్వర్లు,మహేశ్వరరావు,సందీప్ పాల్గొన్నారు.




## సురేశ్ మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): ఇల్లెందు భారాస పార్టీ మండల అధ్యక్షులు శీలం రమేశ్ సోదరుడు శీలం సురేశ్ ఆదివారం రాత్రి గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భాణోత్ హరిప్రియహరిసింగ్ నాయక్ శీలం సురేశ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడు శీలం సురేశ్ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యలమద్ది రవి, గిన్నారపు రాజేశ్ తదితరులు నివాళులు అర్పించారు.

## చిన్నారి ప్రణీతకు అమ్మ ట్రస్ట్ ఆపన్నహస్తం

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): అనారోగ్యంతో గత కొంత కాలంగా హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు వైద్యశాలలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణానికి చెందిన వట్టం రాజు, అనుశల కుమార్తె ప్రణీత వైద్యఖర్చుల నిమిత్తం పట్టణంలోని ఆమ్‌బజారుకు చెందిన అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రణీత ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రజినీకాంత్, ట్రస్ట్ సభ్యులు ఏలుగూరి నగేశ్, కలవల ప్రవీణ్‌లో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఫోన్‌పే ద్వారా ఈ మొత్తాన్ని అందించినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కొద్ది రోజుల క్రితమే చిన్నపాపను కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న తల్లిదండ్రులకు పెద్ద పాప వైద్యశాలలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండం బాధాకరమని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజు కుమార్తె వైద్యఖర్చుల నిమిత్తం ఆపన్న హస్తం అందించేందుకు అందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ప్రణీత కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

## ఎన్నికల్లో ఎన్డీ అభ్యర్థులను గెలిపించండి



ఇల్లెందు రూరల్, (ప్రభాతవార్త): రానున్న శాసన సభ ఎన్నికల్లో ఎన్డీ రెండు పార్టీల అభ్యర్థి మోకాళ్ల కృష్ణను గెలిపించాలని ఎన్డీ రాష్ట్ర నాయకులు వి.కోటేశ్వర్‌రావు, రాష్ట్ర సహాయకార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి ఆవూనూరి మధు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ఫాసిస్టు ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. గడిచిన పదేళ్లలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతూ పాలన కొనసాగించేచే తప్ప ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని తుంగలో తొక్కి నేడు మళ్లీ ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోల రూపంలో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నాయన్నారు. ఎన్డీ రాష్ట్రంలో ఏడు స్థానాల్లో పోటీలో ఉంటుందని , జిల్లాలో ఇల్లెందు పినపాక నియోజకవర్గాల్లో ఎన్డీ రెండు పార్టీల అభ్యర్థులు బరిలో ఉంటారని ప్రజలు ఎన్డీ అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడాలంటే ఎన్డీ అభ్యర్థులనుమెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో మోకాళ్ల కృష్ణ, గౌని ఐలయ్య, ముక్తి సత్యం, బండారు ఐలయ్య, మండల వెంకన్న, జె.సీతారామయ్య, మోకాళ్ల మురళీ కృష్ణ పాల్గొన్నారు.

# పిఓ, ఎపిఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికలు 2023 పురష్కరించుకొని ఎన్నికల నిర్వహణపై నియోజకవర్గంకు కేటాయించబడిన పిఓ, ఎపిఓలకు స్థానిక వ్యయసాయ కళాశాలలో శిక్షణా తరగతులు నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణా తరగతులు అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రటర్నింగ్ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు పర్యవేక్షణలో జరిగాయి. సోమవారం జరిగిన శిక్షణకు 259 మంది అధికారులు హాజరు కాగా మాష్టర్ ట్రైనీలచే వారికి మొదటి విడత శిక్షణ తరగులు నిర్వహించారు. ఈ క్రమంలో అడిషనల్ కలెక్టర్ నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు కృష్ణ ప్రసాద్, ముజాహీద్, పుల్లారవు, జగదీశ్వర ప్రసాద్, సుల్తానా, మాష్టర్ ట్రైనీలు పిఎస్ఎస్వి ప్రసాద్, వి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఉపేందర్ రెడ్డి, శంకర్, సెక్టార్ అధికారులు, డిటిలు తదితరులు పాల్గొన్నారు.

### గంట ముందే పోలింగ్ ముగింపు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో 13 సమస్యాత్మక నియోజకవర్గాల్లో ఒక గంట ముందుగానే పోలింగ్ ముగుస్తుందని సిఇసి సోమవారం ప్రకటించింది. ఇందులో మన అశ్వారావుపేట నియోజకవర్గాన్ని కూడా ఎన్నికల అధికారులు కేటాయించారు. ఈ మేరకు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4గంటల లోపు పోలింగ్ ప్రక్రియ ముగియనుంది. మిగతా నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకూ పోలింగ్ ప్రక్రియ జరగనుంది.




### పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



దమ్మపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త: మండలంలోని మందలపల్లి, మొద్దులగూడెం, దమ్మపేట ప్రాంతాల్లో పంటలను వ్యవసాయ అధికారులు, సైంటిస్టులు పరిశీలించడం జరిగింది. ఆయా గ్రామాలకు చెందిన రైతులు వానాకాలం సీజన్ నందు సాగు చేసిన వరిపంటకు కల్తీ విత్తనాలు ఇవ్వడంతో రైతులు అధికారులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుండి ఎడిఎ జి లాల్ చంద్, కృషి విజ్ఞాన్ కేంద్రం సైంటిస్టులు, కోఆర్డినేటర్ లక్ష్మినారాయణమ్మ, శివకుమార్లు వరి పొలాలను పరిశీలించారు. కల్తీ విత్తనాలపై నిర్ధారణ చేసి నివేదికను మూడు రోజుల్లో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఎఇఒ వినోద్, రైతులు పి బుజ్జి, శ్రీనివాసరావు, బాల రవి, వెంకటేశ్వరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గలీజు టీచరు..!! విద్యార్థులపై అనుచిత ప్రవర్తన

### పాఠశాల ముందు తల్లిదండ్రుల ఆందోళన

### పోలీస్, జిల్లా విద్యాశాఖకు ఫిర్యాదు





అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 30

గురుబ్రహ్మ. గురువిష్ణు, గురుసాక్షాత్తు పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమహ: ఇంతటి గొప్ప శ్లోకాన్ని తలమానికం చేస్తూ సభ్య సమాజానికి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు తన అనుచిత వాఖ్యలు, వికృత బుద్ధిన బహిర్గ పరచి సమాజానికే సిగ్గు చేటుగా మారి గురువు అనే పదానికి, ఆ వృత్తికి ఉన్న పరువును బజారుకు ఈడ్చిన ఓ పాధ్యాయుడి వికృత చేష్టలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళితే.. అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి ప్రాధమికోన్నత పాఠశాలలో సెకెండ్రీ గ్రేడ్ టీచర్గా పనిచేస్తున్న భూక్యా మోహన్రావు అనే ఉపాధ్యాయుడు శనివారం పాఠశాలలో విద్యార్థులతో వ్యవహరించిన సభ్య సమాజంలో ఉపాధ్యాయ వృత్తిని తలవంచుకునేలా చేసింది. విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి పనికి వచ్చే భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుడు అన్యం పుణ్యం తెలియని చిన్నారులపై మానవత్వం మరచి వికృత చేష్టలు చేయడం వాటిని ఫొటోలు, వీడియోల రూపంలో బందించడం వాటిని ఇతరులకు పంపిస్తానని బెదిరించడం సదరు ఉపాధ్యాయుడిలోని రాక్షసత్వాన్ని బహిర్గపరచింది. పాశవిక ఆనందం, క్షణికావేశంను అదుపు చేసుకోలేక విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరుతో సదరు విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. శనివారం మద్యాహ్నం జరిగిన పాఠశాలలోని విషయాలను స్థానిక సర్పంచ్కు గ్రామస్తులు వెల్లడించి పూర్తి తెలియజేయగా ఆదివారం సెలవు కావడంతో సోమవారంఉదయమేసదరు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేయాలని సంసిద్ధులైన తల్లిదండ్రులంతా సోమవారం ఉదయం పాఠశాలను చుట్టిముట్టారు. సదరు ఉపాధ్యాయుడు మెడికల్ లీవ్ పెట్టడం మరియు ప్రధానోపాధ్యాయుడు సోమవారం సెలవు పెట్టడంపై వారంతా కోపోద్రిక్తులయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న విద్యా శాఖ అధికారులు, పోలీస్ యంత్రాంగం పాఠశాల వద్దకు చేరుకొని సంఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణల ప్రకారం సదరు ఉపాధ్యాయుడైన భూక్యా మోహన్రావు నిత్యం మద్యం సేవించి పాఠశాలకు వస్తాడని శనివారం మద్యాహ్న సమయంలో 1వ తరగతి నుండి 4వ తరగతి వరకూ ఉన్న విద్యార్థులను తన తరగతి గదిలో కూర్చొబెట్టుకొని చిన్నారులైన నలుగురు బాలుర యొక్క దుస్తులను అదే తరగతి గదిలో ఉన్న బాలికలతో తొలగించేలా చేశాడని అదే పాఠశాలలో తమ చిన్నారులు విద్యాబోధన చేస్తున్నారని వారికి కూడా ఇలాంటి దుస్థితే ఎదురైతే పరిస్థితి ఏమిటని పాఠశాల సిబ్బందిని విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీశారు. దీనిపై సమగ్ర సమాచారాన్ని తెలుసుకున్న ఎస్ఐ శ్రీకాంత్తో పాటు విద్యాశాఖ సిబ్బంది జరిగిన సంఘటనపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని విచారణ చేపట్టి బాధ్యుడైన టీచర్పై తక్షణం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సంబంధిత తల్లిదండ్రులకు హామీ ఇచ్చి ఆందోళన విరమింపచేశారు. అనంతరం బాధిత విద్యార్థుల తలితండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. అదే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా తమ ఫిర్యాదును అందించారు. దీనికి స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే సదరు ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులను అప్రమత్తం చేసి ఇలాంటి పరిణామాలు ఎక్కడా చోటు చేసుకోకుండా కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. ఏది ఏమైనప్పటికి అభంశుభం తెలియని చిన్నారులకు ముఖ్యంగా బాలికలు ఉన్న పాఠశాలల్లో ఇలాంటి వింత, వికృత చేష్టలు సమాజం తలదించుకునేలా చేస్తున్న పనులను సరస్వతీ నిలయాల్లో చేయడం సమంజసమైన విధానం కాదని అదికూడా గురుతర బాధ్యతను వహిస్తూ ఇలాంటి చేష్టలకు పూనుకోవడంపై స్థానికులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### సీనియర్ ఫోటో గ్రాఫర్కు సత్కారం



దమ్మపేట రూరల్,అక్టోబర్ 30 ప్రభాతవార్త : మండల పరిదిలోని నాగుపల్లి కి చెందిన సీనియర్ ఫోటో గ్రాఫర్ కందిమళ్ళ శోభన్రావు ను రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వేముల నర్సింహారావు సోమవారం శాలువాతో సత్కరించారు. పట్వారిగూడెం లోని రైతు వేధికలో జరిగిన ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముక్యఅతిధులుగా విచ్చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు శోభన్రావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఫోటో గ్రఫీ వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న శోభన్రావు నేటి యువ ఫోటోగ్రాఫర్లకు ఆదర్శంగా నిలిచారన్నారు. వయస్సురీత్యా వృత్తికి సహకారం ఇవ్వనప్పటికీ ఫోటోగ్రఫీ వృత్తిపై ఉన్న ప్రేమతో ,అభిమానంతో ఇంకా ఫోటోగ్రాఫర్ గానే సంఘంలో కొనసాగుతున్నారని, యూనియన్ పట్ల శోభన్రావుకు ఉన్న నిబద్దతను గౌరవించాలన్నారు. వృత్తిని గౌరవించే వారే ఎదుటివారిని గౌరవించగలుగుతారని అన్నారు. సీనియర్ ఫోటో గ్రాఫర్లకు జిల్లాకమిటీలో స్థానం ఎప్పటికైనా దక్కుతుందన్నారు. సంఘాన్ని బలోపేతం చేయడంలో శోభన్రావు కృషిని అభినందించారు. కార్యక్రమంలో మండల ఫోటో గ్రాఫర్స్ అధ్యక్షులు నల్లపు ప్రభాకర్, కార్యదర్శి కుంపటి సత్యం,ట్రెజరర్ గండికోట వేణు,జిల్లా ఉపాధ్యక్షులు మారుతీ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,ట్రెజరర్ అనిల్, ,నల్లగట్ల సత్యంబాబు, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్లోకి చేరిన ప్రజా ప్రతినిధులు



దమ్మపేట రూరల్,అక్టోబర్ 30 ప్రభాతవార్త : మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీలో ప్రజా ప్రతినధులుగా ఉన్న మూడు పంచాయతీల సర్పంచ్లు,ఎంపిటిసి,యంపిపి సోయంప్రసాద్, ఆలపాటి రామచంద్ర ప్రసాద్,మల్కారం సీని యర్ నాయకులు గుత్తారాజా, కెవి సత్యనారాయణ,సొసైటీ డైరెక్టర్స్ కొయ్యల అచ్యుతరావు, ఎల్లిన రాఘవరావు, యర్రా వసంతరావు, కాసాని నాగప్రసాద్,వెంకమ్మ,దొడ్డా సత్యం,బచ్చు సత్యనారాయణ,తదితరులు సోమవారం ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తుమ్మల , పొంగులేటి కాంగ్రెస్ పారీస్ట కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ బలోపేతానికి అన్ని విదాలుగా కృషి చేస్తామని పార్టీలోకి చేరిన నాయకులు హామీ ఇచ్చారు.

### ప్రజా ఆశీర్వాద సభను

# విజయవంతం చేయండి

కామేపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్పకుంట్ల చంద్రశేఖర రావు నవంబర్ 1 న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణంలో పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన కామేపల్లి లో సభ విజయవంతం కోరుతూ సీఎం సభకు భారీగా జన సమీకరణ చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలో అత్యధిక మంది పార్టీ అభ్యర్థులు విజయం సాధించి మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ హ్యాట్రిక్ కొట్టడం తథ్యమన్నారు. ఎమ్మెల్యే హరిప్రియ విజయం ఖాయమన్నారు. ఆమె గెలుపుని ఏ శక్తి అడ్డుకోలేదన్నారు. సీఎం సభకు మండలం నుండి మండల పార్టీ ఆధ్వర్యంలో 12000 మందిని తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కన్నమాల రాంబాబు, గండమాల చందర్రావు, అజ్మీర కుమార్, ముప్పాల రాము తదితరులు పాల్గొన్నారు.



# గత సంవత్సరం కంటే స్వల్పంగా తగ్గిన జాతర ఆదాయం

కారేపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త : సింగరేణి మండలంలో అతిపెద్ద జాతరగా భావించే కోట మైసమ్మ జాతర ముగింపు చివరి రోజు అయిన సోమవారం హుండీ లెక్కింపు ప్రక్రియ ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు దేవాదాయ శాఖ ఈవో వేణుగోపాలచార్యులు ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు పర్యవేక్షణలో లెక్కింపు కొనసాగింది జాతర సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి కారేపల్లి ఎస్సై పి రామారావు ల పర్యవేక్షణలో చేసిన బందోబస్తు ఏర్పాట్లు విజయవంతమయ్యాయి దసరా పండుగ పర్వదినమైన విజయదశమి రోజు



ప్రారంభమైన జాతర నిరంతరాయంగా రోజులపాటు కొనసాగింది భక్తుల కానుకల ద్వారా కానుకల రూపంలో ఆరు లక్షల 95 వేల 855 లభించాయి కాగా గత సంవత్సరం 7 లక్షల 6175 రూపాయలు లభించగా గత సంవత్సరం కంటే పదివేల మూడు వందల ఇరవై రూపాయలు తగ్గినట్లు ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు తెలిపారు గత సంవత్సరం అన్ని రకాల ఆదాయాలతో కలిసి రూ. 26,40,597 గాను, ప్రస్తుతం అన్ని రకాల ఆదాయాలతో కలిపి రూ. 26,16,145 వచ్చాయని, మొత్తం రూ. 24,452 లోటు బడ్జెట్ ఏర్పడినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారని, భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించామని అన్నారు. ఆలయ అర్చకులు కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందని అన్నారు.

# వరి రైతుల ఆశలు అడియాశలేనా...!

*-అనుకూలించని వాతావరణ పరిస్థితులు...-అందని సాగర్ జలాలు*

*-పొట్ట దశలో ఎండిపోతున్న వరి పంట-సాగర్ జలాలు అందించి ఆదుకోవాలని వేడుకోలు*



కొణిజర్ల,అక్టోబర్30,ప్రభాతవార్త: సాగర్ ఆయకట్టు పరిధిలో వేసిన వరి పంటలు పొట్ట దశలో ఎండిపోతున్నాయి. మరికొద్ది రోజుల్లో పంట చేతికి వస్తుందన్న తరుణంలో నీళ్ళు అందక నేల నెర్రెలు బారి కనిపిస్తుండటంతో ధాన్యం రైతులు కన్నీళ్ళు పెట్టుకుంటున్నారు. కనీసం ఆరుతడి కోసమైనా నీళ్ళు విడుదల చేయాలని రైతులు కోరుకుంటున్నారు. సాగర్ నీళ్ళు లేకపోవడంతో పాటు అడపాదడపా కురిసే వర్షాలు కూడా వెనుకాడడంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. కళ్ళ ముందే పంటలు ఎండిపోతుండడంతో చేసేది లేక దు:ఖాన్ని దిగమింగుకొని చివరి పశువులను మేపుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొణిజర్ల మండలంలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఆయా గ్రామాల్లో వందల ఎకరాల్లో కనబడుతున్న దృశ్యాలు రైతుల బాధలకు ధ్దం పడుతున్నాయి. వివరాల్లోకి వెళితే కొణిజర్ల మండల పరిధిలో మొత్తం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలో పంటలు



సాగవుతూ ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. గత సంవత్సరం మాదిరిగానే ప్రస్తుత సంవత్సరం కూడా అనుకూల వాతావరణ పరిస్థితులు ఉండి పుష్కలంగా వర్షాలు పడతాయని రైతులు భావించారు. సాగర్ నిండి పంటలకు నీళ్ళు వస్తాయని రైతులు ఆశించి తమకున్న కొద్దిపాటి వనరులైన బావులు, కుంటలు, బోర్లు, వాగులు, చెరువులు ఆధారం చేసుకొని వరి నాట్లు వేశారు. వర్షాకాలం ప్రారంభంలో రైతులు ఈ సంవత్సరం కూడా పంటలు పండుతాయని ఆశించారు. కాని ఆ ఆశలు కొద్ది రోజుల్లోనే అడియాశలయ్యాయి. సాగర్ జలాలు ఆగిపోవడంతో ఆసరాగా ఉన్న కొద్దిపాటి వనరులైన కుంటలు, బావులు, చెరువులు, వాగులు, బోర్లల్లో నీళ్ళు కూడా అడుగంటిపోయాయి. దాంతో వాలిచాలని నీళ్ళకు వరి పంటలు ఎండిపోతుండడంతో దు:ఖాన్ని దిగమింగుకొని చేసేదేమి లేక పశువులను మేపుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుబంధు సాయం అందించినా కూడా ఆ డబ్బులు దుక్కులకు కూడా సరిపోలేదని, వేల రూపాయలు ఖర్చు చేసి పంటలు పండించాలనే ఆశతో వరి సాగు చేశామని, నీళ్ళు లేక తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు అంటున్నారు. కనీసం ఒక్క నెల రోజులు పాటు సాగర్ జలాలను చివరి ఆయకట్టు వరకు అందేలా విడిచి ఎండుతున్న పంటలను కాపాడాలని వారు కోరుకుంటున్నారు.




## కారేపల్లి లో గడపగడపకు టిఆర్ఎస్ ప్రచారం



కారేపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త : కారేపల్లి పంచాయితీలో బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ పంచాయితీ 10 వ వార్డ్ మెంబర్ ఎస్ కె గౌసుద్దీన్ ఆధ్వర్యంలో గడపగడపకు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ. స్థానిక బూత్ కమిటీ సభ్యులు, స్థానిక కార్యకర్తలు నాయకులు ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కలియుల్లా ఖాన్ సోమందల నాగరాజు ఆధర్ల రామారావు ఆదర్ల రాములు బొట్లు కళ్యాణ్ ఉపేందర్ హరాష్ వినీత్ షేక్ మున్వర్ రామకృష్ణ వార్డు మెంబర్ తోగర రమేష్ తలారి అనిల్ భోగి వెంకటేశ్వర్లు నందమూరి సురేష్ సోమందల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీలు హక్కులకు ఐక్యంగా పోరాడాలి



కారేపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త : ఆదివాసీలు తమ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని ప్రత్యేకమైన ఆదివాసి రాజ్య కోసం స్వపరిపాలక కోసం, ఆదివాసి హక్కులకోసం అసఫ్ జహి రాజవాసంకు వ్యతిరేకంగా పోరాడాన గొప్ప ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ అని అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో సోమవారం కొమురం భీమ్ 82వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ పరిధిలోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిరవాళులర్పించారు. ఈ సందర్భంగా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక, స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క, పోరాట పంథానే తన జాతి ప్రజలను విముక్తి చేస్తుందని అక్షరాల నమ్మిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీం అని, వారి ఆశయ సాధనతో యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర స్వామి, పూనమ్ శివరాం, వట్టం నాగేశ్వరరావు, కల్తి రాంప్రసాద్, రాంబాబు, ఈసం భాస్కర్, చీమల శీను, కల్తీ పాండు, వెంకన్న, ఈసం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి పోలీస్ కవాతు



కారేపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త : సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలీసు బలగాలు మంగళవారం కేంద్రమైన కారేపల్లిలో కవాతు చేశాయి. ఈ సందర్భంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు. కార్యక్రమంలో జరిగేలా ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు. కార్యక్రమంలో ఏసిపి రెహమాన్ కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి వైరా సిఐ కారేపల్లి ఎస్సై పి రామారావు కామేపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ లతో పాటు వైరా కొనిజర్ల జూలూరుపాడు తనికెళ్ళ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వందమంది మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మాదినేని రాము



వైరా రూరల్,అక్టోబర్30,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదినేని రాంనారాయణ సోమవారం హైదరాబాద్‌లో ఐటి పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కెటిఆర్ మాదినేని రాంనారాయణకు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాంనారాయణ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపు కోసం మా అనుచరులంతా కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన సంక్షేమ పథకాలను తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చేసిన అనేక కార్యక్రమాలకు ఆకర్షించి పార్టీలోకి వచ్చానని అన్నారు. మండలంలోని, గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

## రాయలకు ఘనంగా నివాళులు

వైరా రూరల్,అక్టోబర్30,ప్రభాతవార్త: వైరా షిరిడి సాయిబాబా మందిర సెక్రటరీ రాయల నారాయణరావు దశదిన కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. సాయిబాబా మందిరానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు వాసవి కళ్యాణ మండపం సెక్రటరీ నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, పెనుగొండ రామారావు, నూకల అన్నపూర్ణ, కొప్పురావూరి రూప్సి, కొప్పురావూరి కృష్ణమూరినత, కొణతాలపల్లి నాగేశ్వరరావు, రాయల సతీష్, ఈశ్వరి, రాయల జగదీష్, రాయల అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యా, నైపుణ్యాలను పెంచుకోవాలి




కొణిజర్ల,అక్టోబర్30,ప్రభాతవార్త: సేవ్ విలేజ్ ప్రోగ్రాం మై ఛాయిసెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి గ్రామంలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు మార్క్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మైచాయిస్ ఫౌండేషన్ సమన్వయకర్త భారతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుపై దృష్టి పెట్టాలని విద్యా జీవిత నైపుణ్యాలను పెంచుకోవాలని, గ్రామంలో ఆడపిల్లల కంటే మగ పిల్లలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారని, ఈ అంతరాలు తొలగి పోవాలంటే బాల్యవివాహాలు కాకుండా చూస్తూ వివాహ వయస్సు వచ్చే వరకు చదివిస్తూ వారి వారి కాళ్ళపై వారు నిలబడే వరకు చదివించాలని ఆస్తి హక్కులు, రాజ్యాంగ చట్టాలు సమానత్వాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవ్ విలేజ్ ప్రోగ్రాం మై ఛాయిసెస్ ఫౌండేషన్ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రంజాన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కెవిఎల్ నర్సింహారావు, కె.శ్రీనివాసరావు, జిడిఎస్వి రమణ, జె.రవి, శ్రీధర్‌బాబు, సాంబచారి, రాంబాబు, వి.శైలజ, కె.భాగ్యలక్ష్మి, ఎస్.అంజనాదేవి, సునీతారాణి, మైబు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి: సండ్ర

*కల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

నవంబర్ 1వ తేదీన కల్లూరు క్రాస్ రోడ్ మారుతీనగర్‌లో సుమారుగా 50 ఎకరాల విస్తీర్ణంలో జరుగు సీఎం కేసీఆర్ పాల్గొనే ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి సండ్ర క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 1వ తేదీన కల్లూరు క్రాస్ రోడ్ మారుతీ నగర్‌లో జరిగే సభకు కేసీఆర్ హాజరవుతారని పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని సండ్ర కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీలపై ప్రజల్లో విశ్వసనీయత పూర్తిగా కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక నుండి రైతులు తెలంగాణకు వచ్చి కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దని చెబుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలకు నిబద్ధత లేదని విమర్శలు చేశారు. మూడో సారి మళ్ళీ కేసీఆర్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికే అన్ని సర్వేలు బీఆర్ఎస్ పార్టీకే తెలంగాణ అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో అన్ని సీట్లు గెలిచే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాకతో లక్షల్లో ప్రజలు హాజరవుతారని రెండు లక్షల వాటర్ బాటిళ్ళ, లక్షకు పైగా మజ్జిగ ప్యాకెట్లు, రెండు వలే మంది వాలంటీర్లతో కట్టుదిట్టమైన భద్రతతో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా జర్మన్ టెక్నాలజీతో సభా వేదిక రూపొందించారు. ప్రజలు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, వృద్ధులకు సౌకర్యవంతంగా కూర్చునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అహర్నిశలు కృషిచేసిన సభా వేదికను, ప్రాంగణాన్ని అద్భుతంగా రూపొందించారు. నవంబర్ 9వ తేదీన సత్తుపల్లి శాసనసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సండ్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు, కల్లూరు సొసైటి అధ్యక్షులు డిసిసిబి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మేకల కృష్ణ, నందిగం ప్రసాద్, కట్టా అర్జప్ప, కాటేపల్లి రజనీకాంత్, యూనోస్ పాస్టర్, కీసర వెంకటేశ్వరరెడ్డి, బైరెడ్డి నరసింహారెడ్డి, అజ్మీర జమలయ్య, రాము నాయక్, కంభంపాటి పుల్లాచారి, పసుపులేటి శ్రీనివాసరావు, ఏనుగుల అంజి, సిహెచ్. కిరణ్, బొప్పన రామారావు, వివిధ సంఘాల పాస్టర్లు, మూర్తల పిచ్చిరెడ్డి, మంచాల కృష్ణ, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






## దళితుల రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం చలో ఢిల్లీ



*పెనుబల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

దళితుల రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం డిసెంబర్ 4న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని రామచంద్రరావు బంజర గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాజిరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నాయని, రాజ్యాంగ హక్కుల సాధన కోసం పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ భారాలు మోపుతున్న పాలకులకు జరగనున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా బకాయిలు ఇవ్వకుండా ఆ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టానికి నిధులను కేటాయించి వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేయాలని సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కండె సత్యం, నాగమణి, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిరంజీవి, కుక్క శ్రీను, గుంజ వెంకటేశ్వరరావు, మాధవాచారి, తడికమళ్ళ సునీత, నీలమ్మ, నాగేశ్వరి, అలివేలు, చిల్లుముంత సీతారాములు, మంచాల రమణ తదితరులు పాల్గొన్నారు.

# పొత్తు కుదరకపోతే సత్తుపల్లిలో పోటీకి సిద్ధం

**- సిపిఎం పార్టీ సత్తుపల్లి**

**నియోజకవర్గ ఇంచార్జి మాచర్ల భారతి**

*తల్లాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తు, సీట్ల సర్దుబాటు విషయంలో ఇప్పటివరకు పొత్తు ఖరారు కాలేదని పొత్తు కుదరకపోతే సత్తుపల్లిలో పోటికి సిద్ధంగా ఉన్నానని సిపిఎం పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ ఇంఛార్జి మాచర్ల భారతి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం ఆఫీస్‌లో నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటి సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశంలో భారతి మాట్లాడుతూ సిపిఎం బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు వ్యతిరేకంగా కలిసొచ్చే పార్టీలతో కాంగ్రెస్‌తో ఎన్నికల అవగాహనలో భాగంగా కోరిన సీట్లు కాకుండా సర్దుబాటు చేసుకోవాలని ఉద్దేశంతో ఉన్న సిపిఎంకు మిర్యాలగూడెం, వైరా ఇస్తామని చెప్పి మాట తప్పుతుందని, ఎవరికి వారు ఆ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఇండిపెండెంట్ అభ్యర్థులను బరిలోకి దించే ఆలోచన ఉందని, అలాంటి ప్రయత్నాలు మానుకుని పొత్తు ధర్మాన్ని సక్రమంగా పాటించినట్లయితే పొత్తు ఉంటుందని లేకపోతే సత్తుపల్లి నియోజకవర్గంలో సిపిఎం పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, మండల కార్యదర్శి అయినాల రామ లింగేశ్వర రావు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, షేక్ మస్తాన్, షేక్ నన్నేసాహెబ్, కళ్యాణపు కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, రాజబోయిన సైదులు, పారాసాని వెంకటయ్య, పులి వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాగయ్య మృతి పార్టీకి తీరని లోటు



*తల్లాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

ఇనపనూరి నాగయ్య మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి అన్నారు. మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ శాఖ సభ్యుడు ఇనపనూరి నాగయ్య మరణ వార్త తెలుసుకున్న మాచర్ల భారతి, జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్‌లు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆఖరి శ్వాస వరకు పార్టీ అభివృద్ధి కోసం పనిచేశారని, క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తగా ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, శీలం ఫకీరమ్మ, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, అయిలూరి రామిరెడ్డి, జనార్ధన్, కట్టా దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలభారతి పూర్వ విద్యార్థికి జపాన్ దేశం ఆహ్వానం

*తల్లాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

స్థానిక బాల భారతి విద్యాలయం పూర్వ విద్యార్థి తాళ్ళూరి ఉదయ్‌కిరణ్‌కు జపాన్ దేశం ఆహ్వానం పలికింది. బ్రిజ్ బ్యాగ్ ఫిల్లింగ్ ప్రాజెక్ట్ ద్వారా జాతీయ స్థాయిలో ఇన్‌స్పైర్ మనాక్ అవార్డు పొందిన ఉదయ్ కిరణ్‌కు గవర్నమెంట్ ఆఫ్ జపాన్ నుండి సకూరా సైన్స్ హై స్కూల్ ప్రోగ్రామ్ ఆఫ్షపాన్ ద్వారా జపాన్ దేశాన్ని సందర్శించే అవకాశం లభించింది. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ నవంబర్ 5వ తేదీ నుండి 11వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించే సైన్స్ హై స్కూల్ ప్రోగ్రాంలో పాల్గొని, అక్కడి నూతన సాంకేతికతను దగ్గర నుంచి తెలుసుకునే అవకాశం కల్పించారు. బాలభారతి విద్యాలయంలో పదవ తరగతిలో 10/10 జీపిఏ సాధించిన ఉదయ్‌కిరణ్‌కు జపాన్ సందర్శించే అవకాశం రావడం పట్ల కెవిఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.






## తుపాకులపై విద్యార్థులకు అవగాహన

*సత్తుపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గంగారం గిరిజన బెటాలియన్‌లో బెటాలియన్ కమాండెంట్ పి. వెంకట రాములు ఆధ్వర్యంలో సోమవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పో లీస్ ఫ్లాగ్ డే 2023 దినోత్స వాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గంగారం డిఏవి స్కూల్ మరియు సత్తుపల్లి విశ్వశాంతి పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనారు. వీరికి బెటాలియన్‌లోని వివిధ రకాల ఆత్యాధునికమైనటువంటి తుపాకులు ఏకె 47, 303, రైఫిల్స్, పిస్టల్, తదితర ఆయుదాలు, వాటి సామర్థ్యం మరియు వాటి యొక్క పనితీరును స్కూల్ పిల్లలకు కమాండెంట్ వెంకట రాములు, సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరావు, డిఏవి స్కూల్ సిబ్బంది, అసిస్టెంట్ దళాధిపతులు ఆర్ నాగేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుల్లయ్య బంజర్‌లో జనసేన క్రియా శీలక సభ్యత్వాల నమోదు

*కల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్‌లో సోమవారం జనసేన క్రియా శీలక సభ్యత్వం తీసుకున్న సభ్యులకు 101 కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన సభ్యత్వం తీసుకున్న బందెల సత్య మాణిక్యాలరావు (తాతాజీ) మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న వారికి జనసేన తరపున మెడికల్ కిట్టు రూ. 50 వేల వరకు వర్తిస్తుందని, ప్రమాదవ శాత్తు మరణిస్తే రూ. 5 లక్షలతో బీమాతో పాటు, రైతు బీమా కూడా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రి లక్ష్మణరావు, బుర్రి పవన్‌కుమార్, పెద్దబోయిన వంశీ, పసుపులేటి కార్తీక్, బందెల తాతాజీ, పసుపులేటి సతీష్, కాకిత ఫణి, ఉపేంద్ర, లోకేష్, సాయి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం కోసం..ఒక్కొక్కరూ ఒక్కో శీనన్న కావాలి

## తెలంగాణ కాంగ్రెస్ ప్రచారం కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
## ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త**

ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి కార్యకర్తల ఒక్కో శీనన్న కావాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండంలోని ఇందిరమ్మ కాలనీ, సత్యనారాయణపురం, చిన్నతండా, నాయుడుపేట, జలగంనగర్, ఆర్టీసీ కాలనీ,






పెద్దతండాలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డికి స్థానికులుఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం ప్రజలకు అభివాదం చేసుకుంటూ పొంగులేటి ఎన్నికల ప్రచారం కొనసాగించారు. పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. గడిచిన 9 ఏండ్లలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసిఆర్‌ను ఫాంహౌస్‌కే పరిమితం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. ఇందిరమ్మ కాలనీలో వైఎస్ఆర్ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే పంచాయతీలో మిగిలాయన్నారు. బిఆర్ఎస్ ప్రవేశ పెట్టిన డబుల్ బెడ్‌రూం పథకంలో



ఒక్కఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కానీలో ఏండ్ల తరబడి ఇంటినెంబర్లు, పట్టాలను తాను బాధ్యత తీసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక పెద్దతండాలో సెంట్రల్ లైటింగ్, ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న శ్మశాన వాటికకు స్థలం కేటాయింపు తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి



చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సిసి రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు, తదితర సౌకర్యాలు మెరుగు పరుస్తానని హామీ ఇచ్చారు. ఈ ఒక్కసారి ఎమ్మెల్యే అయి ఆగిపోవాలని తాను అనుకోవడం లేదని, ప్రజాసేవ చేసుకునే వయస్సు తనకు ఎంతో ఉందని అందుకే మరోమారు ప్రజల్ని ఓట్లు అడగాల్సి వస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చాకే అన్నారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపి ఓటేసినట్టే అన్నారు.

# పాలేరులో ఓట్లు అడిగే హక్కు కందాళకే ఉంది

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**

పాలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కందాళ ఉపేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా పాలేరు ప్రజలకు ఉందని ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ ఆయన కుమార్తె కందల దీప్తి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాకరవాయి బీరోటు గ్రామాల్లో ఆమె ఇంటింట ప్రచారం ప్రారంభించారు తన తండ్రి పాలేరు నియోజకవర్గంలో ప్రజల కష్టల్లో పాలుపంచుకున్నాడని ఈ ఒక్కరు ఆపదలో ఉన్న ఆపద్బాంధవుడిలా ఆదుకున్నారని ఆమె ఆయన సేవలను గుర్తు చేశారు. గుడిలో బడిలో ప్రజల మదిలో కందాళ ఉపేందర్ రెడ్డి ఉన్నారని ఆమె చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే దృఢ లక్ష్యంతో తమ కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందని ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పాలేరు నియోజకవర్గంలో ప్రజలను తమ



కుటుంబ సభ్యుల చూసుకున్నామని ఆమె చెప్పారు. గ్రామాల్లో గుడులు బడులు నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ లతోపాటు విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశామని చెప్పారు. విద్య యొక్క ప్రాముఖ్యత ఉపేందర్ రెడ్డి కి తెలుసు కాబట్టే ఏ ఒక్కరూ చదువును మధ్యలో ఆపేయకూడదని పేదరికం అడ్డు రాకూడదని పేదరికంలో ఉన్న మట్టిలో మాణిక్యం లాంటి ఉన్నత చదువులు చదివే విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉన్నత చదుదులు చదివించిన ఏకైక



వ్యక్తి పాలేరు నియోజకవర్గంలో ఒక్క కందాల ఉపేందర్ రెడ్డి మాత్రమే గుర్తుకొస్తారని ఆమె పునరుద్ఘాటించారు. పాలేరు ప్రజలు ఆశీర్వదించి శాసనసభకు పంపాలని ఆమె ఒటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి ఎంపిటిసి ఏనుగుల మాలతి శ్రీధర్ కోట అశోక్ రెడ్డి కొత్తపల్లి సత్తిరెడ్డి బండారు దేవేందర్ రెడ్డి కొప్పుల శ్రీనివాస్ రెడ్డి లింగమల్ల ఇస్సాక్ చిర్రా కృపానందం తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురంలో సిఆర్పిఎఫ్ బలగాలతో పోలీస్ కవాతు

**కామేపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పోలీస్ అధికారులు సిఆర్పిఎఫ్ బలగాలతో సోమవారం భారీ కవాతు నిర్వహించారు. వచ్చే నెల 30 న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మండలంలో అతి సమస్యాత్మకమైన పండితాపురం గ్రామంలో పోలీసులు భారీ ఎత్తున కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ ఏసిపి బస్వా రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. క్షణిక ఆవేశంలో అనాలోచిద



నిర్ణయాలతో ఘర్షణలకు పాల్పడితే వారిపై కేసులు నమోదవుతాయని వారి జీవితాలను వారంతట వారే నాశనం చేసుకున్న వారు అవుతారని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ప్రశాంతం గా ఎన్నికలు జరిగే విధంగా రాజకీయ పార్టీల



నాయకులు, ప్రజలు పోలీసుశాఖ కు సహకరించాలని కోరారు. ఈ కవాతులో కారేపల్లి రూరలన సీఐ బి. తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై పి. ప్రవీణ్ కుమార్, సిఆర్పిఎఫ్ డిఎస్పి, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.




# వాసయ్య ఆదర్శ కమ్యూనిస్టు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**

నేటి సమాజంలో ఎందరో నాయకులు వివిధ పార్టీలలో పదవులు చేపట్టి కనుమరుగవుతారు కానీ కమ్యూనిస్తు భావాలతో పార్టీలో పనిచేసిన వారు మనిషి మరణించినంతరం కూడా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉండిపోతారని అని ఐలు ఆల్ ఇండియా నాయకులు కొల్లి సత్యనారాయణ అన్నారు. పిండిప్రోలు గ్రామానికి చెందిన కల్టూరు వాసయ్య మూడవ వర్ధంతి సభలో మాట్లాడుతూ కల్లూరు వాసయ్య మొదటి నుండి కమ్యూనిస్లు పార్టీ పట్ల అంకిత భావంతో పని చేశారని అలాంటి వ్యక్తుల చరిత్ర భావితరాలకు అవసరమన్నారు. వాసయ్య చివరి వరకు కూడా కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలకు ఎంత కృషి చేశారని ఆయన ఆదర్శ కమ్యూనిస్టు అని అన్నారు. ప్రస్తుత సమాజంలో వస్తున్నటువంటి మార్పుల వల్ల కమ్యూనిస్టులు బలహీన పడటంలో బూర్జవ పార్టీల డబ్బు రాజకీయాల వలన కమ్యూనిస్లులు పార్టీలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని దీనిని అరికట్టాలంటే ప్రస్తుత యువత మేల్కొని కమ్యూనిస్టు పార్టీల వేపు మల్లాలఅన్నారు. కమ్యూనిస్తు పార్టీల వల్లే ప్రశ్నించే తత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా గ్రామ కార్యదర్శి పులుగుజ్జు వెంకటస్వామి , వాసయ్య పెద్ద కుమారుడు శరత్ కుమార్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ సిపిఐ ఎంఎల్ ప్రజా పంథో జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు ప్రజా పంథా మండల కార్యదర్శి సోమనబోయిన వెంకటేశ్వర్లు కమ్మకోమటీ నాగేశ్వరావు సిపిఎం గ్రామ కార్యదర్శి పప్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ వర్ధంతిని జయప్రదం చేయండి

**కామేపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త :**

కామేపల్లి మండల కేంద్రంలోని రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి భవన్ (కాంగ్రెస్ పార్టీ ఆఫీస్) వద్ద స్వర్గీయ ఇందిరా గాంధీ 39 వ, వర్ధంతిని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి సోమవారం తెలిపారు. కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఇందిరాగాంధీకి నివాళులర్పించి విజయవంతం చేయాలని కోరారు.

## పలు కుటుంబాలకు ప్రసాద్ రెడ్డి పరామర్శ

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 30, ప్రభాత వార్త**

పెద్దతండా, జలగం నగర్, నాయుడుపేటలో పలు కుటుంబాలను కాంగ్రెస్ జిల్లానాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సోమవారం





పరామర్శించారు. తొలుత పెద్దతండా చర్చిలో ఒంటిపురి సౌభాగ్యం మృతదేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. మాలోతు సత్యనారాయణ, వల్లకొండ రాజమ్మ, వారాల వెంకన్న, జలగం నగర్‌లో ఎండి.ఖాసీం సాబ్, నాయుడుపేటలో యాట కోటమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దతండాలో అనారోగ్యంతో బాధపడుతున్న మాలోతు సక్కు పిల్లలను, బానోతు బుజ్జిలను కలిసి వివరాలు తెలుసుకుని మెరుగైన వైద్యం చేయిద్దామన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శీనన్న అండగా ఉంటారని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఆజ్మీరా అశోక్‌నాయక్, బానోతు హరి, బానోత్ కిశోర్, యర్రబోలు శ్రీనివాసరావు, ఎస్‌కె.మోసీన్, బోడా కిషన్, గుండా మల్లయ్య, సంగయ్య, నరేందర్, జగదీష్, వెంకట రమణ, భూక్యా పూల్‌సింగ్, బానోతు దివ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి





## సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్

**ఖమ్మం,అక్టోబర్ 30, ప్రభాతవార్త ః**

రాష్ట్రంలో శసనసభ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, నూతన కలెక్టరేట్ నుండి జిల్లా కలెకటర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, నోడల్ అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటి ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు. ఎన్నికల్లొ పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తోసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. మీడియా సెంటర్ల ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను త్నకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగతు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో సిపిఒ ఏ. శ్రీనివాస్, డిసిఓ విజయకుమారి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్టివో కిషన్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జీఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, ఏసిపి లు గణేష్, ప్రసన్న కుమార్ , కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, కలెక్టర్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, మదన్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలు నిర్వహించాలి



## - ఆదాయపు పన్ను, బ్యాంకు కంట్రోలింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 30 – ప్రభాతవార్త:**

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలు నిర్వహించాల్సి ఉన్నందున బ్యాంకర్లు జాప్యం చేయక సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ప్రత్యేక బ్యాంకు ఖాతాలు ప్రారంభించడం, నగదు లావాదేవీలు నిర్వహణ తదితర అంశాలపై ఆదాయపు పన్ను, బ్యాంకు కంట్రోలింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా ప్రారంభించాల్సి ఉన్నందున బ్యాంకర్లు పోటీ చేసే అభ్యర్థులకు సహకరించాలని అన్నారు. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతున్నందున పోటీ చేసే అభ్యర్థులు బ్యాంకు ఖాతాలు ప్రారంభించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ప్రారంభించిన ప్రత్యేకు బ్యాంకు ఖాతా నుంచి మాత్రమే లావాదేవీలు చేయాల్సి ఉం టుందని అన్నారు. బ్యాంకుల్లో తక్షణ సేవలకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సహాయతకు అందజేసేందుకు అన్ని బ్యాంకుల్లో ప్రత్యేక సేవలు అందించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్తులకు టైం చాలా ముఖ్యం కాబట్టి ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలతో సేవలు అందించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనల మేరకు బ్యాంకు లావాదేవీలపై పటిష్ట నిఘా ఉంటుందని అన్నారు. ఏటీఎంలకు కానీ, ఇతర బ్రాంచీలకు కానీ నగదు రవాణా చేసేందుకు సీ విజిల్ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, ఎల్‌డీఎం రాంరెడ్డి, ఆదాయపు పన్ను శాఖ నోడల్ అధికారి సింధు, అన్ని బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

### సీజ్ చేసిన నగదు, మద్యం తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులు సమగ్ర నివేదికలు అందజేయాలి

సీజ్ చేసిన నగదు, మద్యం తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులు సమగ్ర నివేదికలు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో పోలీస్, సీజర్స్ గ్రీవాన్స్ కమిటీ, రిటర్నింగ్ అధికారులు, ఎక్సైజ్ అధికారులతో సీజర్స్, ఎన్నికల విధులు కేటాయించిన అధికారుల సహాయక సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీ, బెల్టు షాపులు మూసివేత తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు పట్టుకున్న నగదుకు తక్షణమే రశీదులు అందజేసి గ్రీవాన్స్ కమిటీనిఏ విధంగా సంప్రదించాలో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో 756 బెల్టు షాపులను మూసేసినట్లు చెప్పారు. బెల్టు షాపుల్లో నిర్వహణపై పటిష్ట నిఘా కొనసాగించాలని అన్నారు. పటుకున్న నగదు, ఆభరణాలు, మద్యం తదితర వస్తువుల వివరాలను ఎన్నికల సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టంలో ఆన్‌లైన్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్, ఆర్‌వోలు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్, సీజర్స్ కమిటీ మధుసూధన్‌రాజు, వెంకటేశ్వర్లు, దుర్గాంబ పాల్గొన్నారు.



# మంత్రి పువ్వాడ వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు

## - సహకరించిన మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

రఘునాధపాలెం నుండి కోయచలక గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరైయెందుకు వెళ్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాహనాన్ని కోయాచలక క్రాస్ రోడ్ వద్ద ఎన్నికల అధికారులు తనిఖీలు చేపట్టారు. మంత్రితో పాటు వాహనంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, ఇతర ప్రజాప్రతినిధులు ఉండగా ఎన్నికల అధికారులు చేపట్టిన తనిఖీలకు వీరు సంపూర్ణంగా సహకరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వారి వీధి నిర్వహణలో భాగంగా తనిఖీలు సర్వ సాధారణమే అని, తను ఎప్పుడైన సహకరిస్తానని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు.

### ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని ఖండించిన మంత్రి పువ్వాడ

దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మీద ఎన్నికల ప్రచారం సందర్భంగా కత్తితో దాడి చేసిన సంఘటన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణ, ప్రతిపక్షాలపై ప్రజలలో వస్తున్న తీవ్ర వ్యతిరేకత భావన రావడంతో తట్టుకోలేకనే కొందరు వ్యక్తులు దుండగులు ద్వారా భౌతిక దాడులకు దిగుతున్నారని అన్నారు. రాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో హత్యా రాజకీయాలకు తావులేదని, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకుని మళ్ళీ ప్రజల మధ్యలోకి రావాలని ఆకాంక్షించారు.

### చర్చ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ

రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆర్‌సీఎం నూతన చర్చ్ ప్రారంభోత్సవ వేడుకలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవ.ఫాదర్ కొమురవెల్లి జోసెఫ్ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కి ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, వీరు నాయక్, మద్దినేని వెంకటరమణ, మందడపు నర్సింహారావు, గాజుల కృష్ణారావు, గాజుల ముత్తయ్య, తురుగుంటి సూర్యం, వెంకటేశ్వర్లు, కే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులపై దాడులు ఖండించండి

## -టీఎంయూ డీపో కార్యదర్శి

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**

కావలిలో ఏపీఎస్ఆర్‌టీసీ డ్రైవర్ బీ.ఆర్.సింగ్‌పై దాడి ఘటనను మరువకముందే ఖమ్మంలో భద్రాచలం డిపో డ్రైవర్ నాగేశ్వరరావుపై దాడులపై తక్షణమే యాజమాన్యం స్పందించి దుండగులపై కఠిన చర్యలు తీసుకునే వరకు బాధ్యత తీసుకోవాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ భద్రాచలం డిపో కార్యదర్శి పోకల సురేష్ ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ నెల 26న డ్రైవర్ హారన్ కొట్టాడని 14 మంది దుండగులు దాడి చేసి విచక్షణారహితంగా కొడుతూ, దుర్భాషలతో దూషించినా దుండగులపైన, అక్కడ పెట్టిన సెక్షన్‌లు ఇక్కడ కూడా జరిపి ఖమ్మంలో భద్రాచలం డిపోకు చెందిన డ్రైవర్ నాగేశ్వరరావును అకారణంగా కొట్టి, టీమ్ మిషన్ పగలకొట్టి బయటకు విసిరివేసిన రెండు సంఘటన విషయంలో స్పందించి దుండగులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సంస్థ కార్మికులకు మనోధైర్యాన్ని నింపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.